

## వైభవంగా రక్షాబంధన్ వేడుకలు




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 10, ఆగష్టు 2025 16 పేజీలు




# ఆనందంలో అన్నదాత

- రైతులకు రాయితీపై యంత్రాలు
- స్మామ్ పథకం కింద పరికరాలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలు
- జిల్లాకు 5,765 పరికరాలు మంజూరు
- త్వరలో దరఖాస్తుల స్వీకరణకు షెడ్యూల్ ప్రకటన

2వ పేజీలో..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త

దేశంలో ఎక్కువ శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నేపద్యంలో వ్యవసాయ రంగంలో వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం మరోవైపు రాష్ట్ర ప్రభుత్వము రైతుల సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నారు. ఇప్పటికే వ్యవసాయ రంగంలో వివిధ రకాల యంత్రాలను వినియోగిస్తూ పంటల సాగు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రతి సంవత్సరం కూలీల సంఖ్య తగ్గుతూ యంత్రాల సంఖ్య పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో కూలీల కొరత ఏర్పడడంతో రైతులు తక్కువ సమయంలో ఎక్కువ పని పూర్తి చేసేలా యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు. యంత్రాల కొనుగోలు లో కూడా వెనకాడటం లేదు.

### ప్రభుత్వ కార్యాలయాలపై యుద్ధ ప్రాతిపదికన

# సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు

- డిప్యూటీ సిఎం మల్లుభట్టి విక్రమార్క
- వారం రోజులలో ప్రభుత్వ కార్యాలయాల వివరాలను పంపాలి
- సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్




16వ పేజీలో..

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త : గ్రీన్ ఎనర్జీ ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వ కార్యాలయాల పై యుద్ధ ప్రాతిపదికన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు శనివారం సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

## ఈ రాఖీ పౌర్ణమి వేడుకలు..

### అక్క-చెల్లెళ్లకు శ్రీరామరక్షగా నిలవాలని ఆశిద్దాం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: సృష్టిలోని భారతీయ సాంప్రదాయ, సనాతన ధర్మాలలో రాఖీ పౌర్ణమికి అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ పర్వదినాన్ని ఉత్తర భారతంలో రక్ష భంధన్ అని, దక్షిణ భారతంలో శ్రావణ పౌర్ణమి, జంద్యాల పూర్ణిమ అని పిలుస్తుంటారు. అన్న-చెల్లెలు, అక్క-తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు ఆ తోడుబుట్టువులకు అండగా, చేదోడు.. వాదోడుగా నిలువెత్తు దర్పణంగా నిలిచే ఈ రాఖీ పండుగ వేడుకలు శనివారం కరీంనగర్ జిల్లా పరిధిలోని రక్షభందనం కార్యక్రమం పరమ పవిత్రంగా ఇంటింటా జరిగింది.



2వ పేజీలో..

# రైతులకు రాయితీపై యంత్రాలు

## స్మామ్ పథకం కింద పరికరాలు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలు

## జిల్లాకు 5,765 పరికరాలు మంజూరు

## త్వరలో దరఖాస్తుల స్వీకరణకు షెడ్యూల్ ప్రకటన

## ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న అన్నదాత

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

దేశంలో ఎక్కువ శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నేపద్యంలో వ్యవసాయ రంగంలో వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం మరోవైపు రాష్ట్ర ప్రభుత్వము రైతుల సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నారు. ఇప్పటికే వ్యవసాయ రంగంలో వివిధ రకాల యంత్రాలను వినియోగిస్తూ పంటల సాగు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రతి సంవత్సరం కూలీల సంఖ్య తగ్గుతూ యంత్రాల సంఖ్య పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో కూలీల కొరత ఏర్పడడంతో రైతులు తక్కువ సమయంలో ఎక్కువ పని పూర్తి చేసేలా యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు. యంత్రాల కొనుగోలు లో కూడా వెనకాడటం లేదు. కొందరు రైతులు అద్దెకు యంత్రాలను తెచ్చుకొని వ్యవసాయ పనులను అనుకున్న సమయంలో పూర్తి చేసుకుంటున్నారు. ఒకప్పుడు నాగలి, ఎద్దులు, కూలీలతో వ్యవసాయ పనులు చేపట్టిన రైతులు నేడు ఎక్కడ చూసినా యంత్రాలను వినియోగిస్తూ వ్యవసాయ పనులను వేగవంతం చేసుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రైతుల సంక్షేమానికి వ్యవసాయ రంగ అభివృద్ధికి పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ రాయితీపై యంత్రాలను కూడా అందిస్తున్నారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను సైతం అందజేస్తూ రైతుల అభివృద్ధికి పాటుపడుతున్నారు. గతంలో రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలను అందజేసేవారు. గత ప్రభుత్వము రాష్ట్రంలో రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు ఇవ్వకపోవడంతో సొంత ఖర్చులతో యంత్రాలను కొనుగోలు చేసుకోవడం లేని పక్షంలో అద్దెకు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రైతుల అభివృద్ధికి సంక్షేమానికై కేంద్ర ప్రభుత్వము సబ్సిడీపై యంత్ర పరికరాలను మంజూరు చేసేందుకు సన్నాహాలు చేస్తుంది. సన్న, చిన్న కారు రైతులకు వివిధ పరికరాలను అందించేందుకు సన్నద్ధమవుతుంది. కేంద్ర ప్రభుత్వం(సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకానైజేషన్) స్మామ్ పథకము అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ పథకం కింద సన్న చిన్న కారు రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు ఇవ్వనున్నారు. త్వరలో దరఖాస్తులను స్వీకరించి పరికరాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు పలు యంత్ర పరికరాలు మంజూరు చేశారు. స్రాబాలర్స్ 58, మైజ్ షెల్లర్ 20 , పవర్ టిల్లర్ 33, బ్రష్ కట్టర్ 50, పవర్ విడర్ 25, బండు ఫార్మర్ 15, కల్టివేటర్ 290, సీడ్ ఫర్టిలైజర్ డ్రిల్ 46, రోటోవేటర్ 195, పవర్ స్ప్రేయర్ 647, బ్యాటరీ స్ప్రేయర్ 4366 యంత్ర పరికరాలు మంజూరయ్యాయి. జిల్లాలో ఎంతోమంది రైతులు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు పొందేందుకు ఎదురుచూస్తున్నారు. వానాకాలం పంటల సాగు ప్రణాళికను వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పుడో ఖరారు చేశారు. అందుకు అనుగుణంగానే పంటల సాగు జరుగుతుంది. జిల్లాలో 6.17 లక్షల ఎకరాల్లో వివిధ పంటల సాగు చేసేలా ప్రణాళిక ఖరారు చేశారు. వరితోపాటు కంది, పెసర, పత్తి, వేరుశనగ, మొక్కజొన్న తదితర పంటలు ఎన్ని ఎకరాలలో సాగు చేస్తారో అధికారులు నిర్ణయించారు. జిల్లాలో 2.81 లక్షల మంది రైతులు వివిధ పంటలు సాగు చేసేందుకు ముందుకొచ్చారు. వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల ప్రకారం జిల్లాలో పంటల సాగు కొనసాగుతుంది. సబ్సిడీపై యంత్ర పరికరాలు ఇవ్వకపోవడంతో సొంత ఖర్చులతో కొనుగోలు చేసుకోవడం రైతులపై భారం పడుతుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వము ముందుకు వచ్చి స్మామ్ పథకం కింద సబ్సిడీపై యంత్ర పరికరాలు ఇచ్చేందుకు నిర్ణయించడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టి, సన్న చిన్న కారు రైతులకు 50 శాతం మిగతా వారికి 40 శాతం రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాలు ఇవ్వనున్నారు. ఈ పథకం అమలు చేసేందుకు గాను కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వము 40!! నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. జిల్లా వ్యాప్తంగా 202526 సంవత్సరా నికి గాను వివిధ రకాల యంత్ర పరికరాలు 5765 ఇవ్వనున్నారు. కావలసిన అర్హులైన రైతులు సంబంధిత గ్రామ ఏ ఈ ఓ లకు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నంబర్ తదితర వివరాలను ఏఈఓ లకు అందజేయాలి. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వము అందజేసే రాయితీ నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. త్వరలో షెడ్యూలు ప్రకటించి దరఖాస్తులను స్వీకరించి అర్హులను గుర్తించి వ్యవసాయ యంత్ర పరికరాలను సబ్సిడీపై అందజేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈ వానాకాలం రైతులు అదునులోనే వరి నాట్లు వేశారు. వర్షాలు కురవడంతో చెరువులు జలకళను సంతరించుకు న్నాయి. భూగర్భ నీటిమట్టం పెరిగింది. దీంతో వానాకాలం వ్యవసాయ పనులు పూర్తి కావచ్చాయి. మరో నాలుగు ఐదు రోజుల్లో నాట్లు వేసే కార్యక్రమం పూర్తి కానున్నట్లు రైతులు పేర్కొన్నారు. వరి కోతల ప్రారంభం నాటికి యంత్ర పరికరాలు సబ్సిడీపై చేతికి వస్తే వ్యవసాయ పనులను మరింత వేగవంతం చేయవచ్చని రైతులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వము సబ్సిడీపై పరికరాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడ్డ రైతులు ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చి కొత్త పథకం కింద వ్యవసాయ యంత్ర పరికరాలు ఇచ్చేందుకు నిర్ణయించడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రైతు భరోసా కింద పెట్టుబడి సాయం రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుంది. రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసింది. సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ ప్రకటించి అందజేస్తుంది. మరెన్నో పథకాలను రైతుల సంక్షేమానికి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నేపథ్యంలో సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయడం కూడా తమకు ఎంతో ప్రయో జనం కలుగుతుందని రైతులు అంటున్నారు. ఇది ఇలా ఉండగా జిల్లాలో ఈనెల 7 రాత్రి భారీ వర్షం కురిసింది. ఈనెల 8 ఉదయం వరకు జిల్లా వ్యాప్తంగా సరాసరి 53.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. నడిగూడెం మండలంలో అత్యధికంగా 101.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. అతి తక్కువగా మేళ్లచెరువు మండలంలో 16.7 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదయింది. దీంతో వానాకాలం వ్యవసాయ పనులు మరింత వేగవంతమ య్యాయి. మరో వారం రోజుల్లో వ్యవసాయ పనులు పూర్తికానున్నాయి.

---

# ఈ రాఖీ పౌర్ణమి వేడుకలు.. అక్క-చెల్లెళ్లకు శ్రీరామరక్షగా నిలవాలని ఆశిద్దాం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**





సృష్టిలోని భారతీయ సాంప్రదాయ, సనాతన ధర్మాలలో రాఖీ పౌర్ణమికి అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ పర్వదినాన్ని ఉత్తర భారతంలో రక్ష భందన్ అని, దక్షిణ భారతంలో శ్రావణ పౌర్ణమి, జంద్యాల పూర్ణిమ అని పిలుస్తుంటారు. అన్న-చెల్లెలు, అక్క-తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు ఆ తొడుబుట్టువులకు అండగా, చేదోడు.. వాదోడుగా నిలువెత్తు దర్పణంగా నిలిచే ఈ రాఖీ పండుగ వేడుకలు శనివారం కరీంనగర్ జిల్లా పరిధిలోని హుజురాబాద్ డివిజన్‌పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాలలో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, శంకరపట్నం, సైదాపూర్ మండలాల పరిధిలో రక్షభందనం కార్యక్రమం పరమ పవిత్రంగా ఇంటింటా జరిగింది. ఈ రాఖీ పండుగ వేడుకలను సొదరిమణులు తమ తొబుట్టువులకు నుదట తిలకం దిద్ది.. చేతికి రక్ష భందనం కట్టి.. మిఠాయిలు తినిపించారు. అక్క-చెల్లెళ్లకు రాఖీలు కట్టించుకున్న సొదరులు పాదాభివందనం చేసి, కొండంత ఆశీస్సులు తీసుకున్నారు. ఇంటికి ఆడపడుచు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, అదేవిధంగా తొబుట్టువులకు ఆపదలో.. సంపదలో రక్షణగా ఉంటామని, భరోసా కల్పించడమే.. ఈ పరమ పవిత్ర పౌర్ణమి రాఖీ పండుగ దినోత్సవ పరామర్థం. దేశంలో సుమారు 80కోట్ల మందికిపైగా ఉన్న మహిళ లోకానికి ఈ పురుషాధిక్య సమాజం మహిళలను జన్మనిచ్చిన తల్లులుగా, తొబుట్టువులుగా చూస్తూ.. సభ్య సమాజం గర్వపడేలా మహిళ లోకానికి ఈ రాఖీ పర్వదినం సందర్బంగా పురుష ప్రపంచం నీడలాగా నిలుస్తారని ఆశిద్దాం. ఇక నుండి దేశంలో అక్కడక్కడ మహిళలపై జరుగుతున్న దుసంఘటనలు పునరావృతం కాకుండా మనమందరం బాధ్యత చేపట్టవల్సిన అవసరం మనందరంపై ఉంది. నిత్యం రాఖీ పౌర్ణమి వేడుకలను గుండెల నిండా నింపుకుని, ఆరుబయట అడుగులు వేస్తూ.. ముందుకు సాగుదాం. ఇదే మహిళలకు శ్రీరామరక్షగా నిలుస్తుంది.ఇది ఇలా ఉండగా, రాఖీ పండుగ సందర్బంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు తన సొదరి రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. ఆయన భద్రత బలగాలకు బండి సంజయ్ సతీమణి రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించారు. హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి ఆయన సొదరిమణితో పాటు బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు పలువురు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించి, ఆశీర్వచనం తీసుకున్నారు. ఇది ఇలా ఉండగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబుకు ఆయన సొదరిమణులతో పాటు నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రాఖీ కట్టి మిఠాయి తినిపించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో రాజకీయంగా పార్టీలు వేరైన, జెండాలు వేరైన, ఎవరి ఎజెండాలు వారివైన ఈ నియోజకవర్గంలో మానవీయ విలువలకు సహజ సిద్ధంగా తరాతరాలుగా వస్తున్న అచార వ్యవహారాలకు ఇక్కడ ప్రజలతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు కూడా సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తారని చెప్పకతప్పదు.

## శ్రీకృష్ణుడికి, ద్రౌపది సైతం నాడు రాఖీ కట్టింది..

నాటి ద్వాపరయుగంలో.. శ్రీకృష్ణుడు శిశుపాలుడిని శిక్షించే సందర్బంలో తన సుదర్శన చక్రాన్ని ప్రయోగించినప్పుడు శ్రీకృష్ణుని చూపుడు వేలుకు గాయం అయింది.. అది గమనించిన ద్రౌపది తాను కట్టుకున్న పట్టుచీర కొంగును చింపి, కృష్ణుడికి చేతికి కట్టుకట్టిందట.. అప్పుడు శ్రీ కృష్ణుడు సర్వకాల సర్వవ్యవస్థల యందు.. ఎల్లవేళలా నీకు తొబుట్టువులా అండగా ఉంటానని ద్రౌపదికి హామీ ఇచ్చినట్లు చరిత్ర హితిహాసాలు చెబుతున్నాయి. అందుకు ప్రతికగా దుశ్వాసనుడు నిండు మాయ సభలో ద్రౌపది వస్త్ర అపహరణం చేసి అవమానిస్తున్న ఆ తరుణంలో ద్రౌపది కృష్ణుడిని కాపాడమంటూ ఆమె రోదించడంతో.. కృష్ణుడు ఆనాడు కాపాడినట్లు మహాభారత హితిహాసాలు చెబుతున్నాయి.

## ఉచిత బస్సు.. పుణ్యామా అంటూ..

## రాఖీ వేడుకలు అంబరాన్నంటాయి..



రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో గత 2-3 రోజులుగా రాఖీ పౌర్ణమి వేడుకలకు రాష్ట్ర నలుమూలాల ఎక్కడక్కడో ఉన్న అక్కలు, చెల్లెమ్మలు తమ తొబుట్టువులకు రాఖీ కట్టడానికి సంతోషంతో అంబరాన్నంటే సంబరంతో పట్టణాలు, పల్లెలకు చేరుకున్నారు. ఎక్కడ చూసిన అర్టిసీ బస్సులు మహిళలతో కిటకిటలాడిపోయాయి. పట్టణాలతో పాటు గ్రామాలలో సైతం చిన్న చిన్న రాఖీలు అమ్మే వ్యాపారులు గతంలో ఎన్నడు అమ్మలేనంత మొత్తంలో రాఖీలు పెద్ద మొత్తంలో అమ్మినట్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టి ఇరవై మాసాలు గడుస్తున్న తెలంగాణ రాష్ట్రంలోని మహిళలోకం వారం రోజులుగా ఆడపడుచులు తమ పుట్టిళ్లకు పోవడానికి ఆర్టిసీ బస్సుల మీద ద్యాస ఉంచి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెయ్యినోళ్ల పొగుడుత్తున్నారు. పట్టణాలలో, గ్రామాలలో రాఖీ పండుగ వేడుకలు ప్రజలు అంబరాన్నంటే సంబరాలతో జరుపుకున్నారు.

# ఆదివాసులను అంతం చేస్తూ హింస నిర్బంధం కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వం

## ◆పెద్దపల్లిలో ప్రపంచ ఆదివాసుల దినోత్సవం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సామ్రాజ్యవాదులకు బహుళ జాతి కంపెనీలకు కార్పొరేట్ సంస్థలకు మధ్యభారతంలో అపారమైన ఖనిజ సంపదను దోచిపెట్టడం కోసం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అడవిలో ఉన్న ఆదివాసులను అంతం చేస్తూ హింస నిర్బంధం కొనసాగిస్తున్నదని పౌరహక్కుల సంఘం, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ప్రపంచ ఆదివాసుల దినోత్సవాన్ని పౌరహక్కుల సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. మధ్య భారతంలో జరుగుతున్న ఆదివాసుల హననానికి వ్యతిరేకంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అమరుల వీరుల స్తూపం ఈ సందర్భంగా నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ బస్తర్ ప్రాంతంతో 250 పోలీస్ క్యాంపులను ఏర్పాటుచేసి 8 లక్షల పారా మిలటరీ పోలీసు బలగాలు నిత్యం కుంబింగ్‌లతో బూటకపు ఎన్కౌంటర్ల ద్వారా ఆదివాసులను చంపి వేస్తున్నారని, 2005లో సల్వాజుడుం, 2009లో ఆపరేషన్ గ్రీన్‌హంట్, 2015లో ఆపరేషన్ సమాధాన్, 2024లో ఆపరేషన్ కగార్ పేరుతో 6నెలల పసిపాప నుంచి 60 సంవత్సరాల వృద్ధుల వరకు చంపివేస్తున్నారని అన్నారు. 13 నెలల కాలంలోనే 600 ఆదివాసి ప్రజలను ప్రభుత్వం చంపివేసిందని తెలిపారు. ఈ మానవ హింసను నివారించుటకు ఆదివాసుల



జీవించే హక్కు కోసం దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు, వామపక్ష పౌరులు, మేధావులు, ప్రజా తంత్ర దేశ భక్తులు ఆదివాసులకు మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొంకురి లక్ష్మణ్, బొద్దుపెల్లి రవి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మదన కుమారస్వామి, పౌర హక్కుల ప్రజాసంఘాల నాయకులు నారా వినోద్, ఎరుకల రాజన్న, కట్ట విశ్వనాథ్, టి.రత్నకుమార్, రామిళ్ళ బాపు, గాండ్ల మల్లేష్, యాదవనేని పర్వతాలు, బండారి రాజలింగయ్య, నక్క సత్యనారాయణ, బండి శంకర్ గౌడ్, బియ్యాల స్వామి తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## రాఖీ పండుగ వేళ తీవ్ర విషాదం

### -నిద్రలో ఒకరు..అనారోగ్యంతో ఒకరు మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :





రాఖీ పండుగ రోజు గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం, తిరుమలాపూర్ (పిడి) గ్రామాలకు చెందిన యువకులు మరణించిన విషాదకర ఘటన చోటుచేసుకుంది. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే పండుగ పూట ఇలాంటి విషాదకర ఘటన ఆ గ్రామాల ప్రజలను కలచివేసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాఘవపట్నం కు చెందిన గరిగంటి అనిల్ (24) హైదరాబాద్లో ఎంబీఏ చదువుతున్నాడు రాఖీ పౌర్ణమి సందర్భంగా నాలుగు రోజుల క్రితం ఇంటికి వచ్చాడు శనివారం రాఖీ పండుగ సందర్భంగా ఉదయం అక్క ఇంటికి వెళ్లి తీసుకొని వచ్చాడు. మధ్యాహ్నం తమ్ముడికి అక్క రాఖీ కట్టిన అనంతరం బంధువులు, కుటుంబ సభ్యులు భోజనం చేశాక పడుకున్నాడు. సాయంత్రం పూట కజిన్ సిస్టర్ రాఖీ కట్టేందుకు రావడంతో నిద్ర లేపడానికి వెళ్లగా చప్పుడు లేకపోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షి ఒచిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పబ్బ అన్వేష్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా శనివారం రోజున మృతి చెందాడు. రాఖీ పండుగ రోజున ఈ సంఘటన తెలియడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. రాఖీ పండుగ వేడుకలు జరుపుకోవాల్సిన కుటుంబాలలో విషాదం నెలకొంది.

## బిఆర్ఎస్ ఆఫీస్‌లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సోదరీమణులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధుకర్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, మాజీ జడ్పీటిసి గంట రాములు లకు రాఖీలు కట్టారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా అభిమానం, ప్రేమతో రాఖీలు కట్టిన సోదరీమణులకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శనివారం రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రాఖీ పౌర్ణమి నిదర్శనం నీకు నేను అన్నానంటూ అన్నయ్య తన చెల్లెలకు అభయమిచ్చే పండుగ ఉదయం నుండి సాయంకాలం వరకు బస్సులు ప్రైవేట్ వాహనాలు జనాలతో కిక్కిరిసిపోయాయి

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

గంగాధర,ప్రభాత వార్త:



గంగాధర మండలం మధుర నగర్ లో ఓ ఇంట్లో ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందాడు. వివరాలలోకి వెళితే కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన అల్లకుంట గంగారం వయసు 70 సంవత్సరాలు. ప్రస్తుతం మధుర నగర్ లో అతని పెద్ద కొడుకుతో నివాసం ఉంటున్నారు.గత 5 సంవత్సరాల నుండి అతని కుటుంబ సభ్యులు అయినా భార్య, కూతురు, కొడుకు వరుసగా ముగ్గురు చనిపోవడం వల్ల బాధ తట్టుకోలేక మద్యానికి బానిసై ఒంటరితనంతో బాధపడేవాడు. ఒంటరితనం భరించలేక నిన్న ఇంట్లో నుండి వెళ్ళాడు కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికిన ఆచూకీ దొరకలేదు. శనివారం ఉదయం అతని పెద్ద కొడుకు శ్రీనివాస్ ఇంటి షట్టర్లు తెరిచి చూసేసరికి ఇంట్లోనే వెంటిలేటర్ కి ఉరి పెట్టుకొని మరణించాడు. అతని కొడుకు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బి. వంశీకృష్ణ తెలిపారు.

## పోచంపల్లిలో పండగ పూట విషాదం

### -విద్యుత్ శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూరు మండలం పోచంపల్లి గ్రామంలో శనివారం ఎర్రల రఘు (29) అనే విద్యుత్ శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగి శనివారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో గ్రామంలో రాఖీ పండుగ రోజు విషాదం నెలకొంది. గ్రామస్తులు తెలిపి వివరాల ప్రకారం.. పోచంపల్లి గ్రామానికి చెందిన ఎర్రల పద్మ లక్ష్మయ్య దంపతులకు రఘు శ్రీకాంత్ ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారైన రఘు గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో కాంట్రాక్టర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. రఘు జ్వరంతో కొద్దిరోజులుగా బాధపడుతున్నాడు. ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్లగా రక్త కణాలు తక్కువయ్యాని , పరిస్థితి విషమించిందని వైద్యులు తెలిపారు. చికిత్స పొందుతూ రఘు మృతి చెందాడు. దీంతో పండగపూట గ్రామంలో విషాదం అలుముకుంది. విధుల్లో భాగంగా రఘు హెల్పర్ గా పనిచేస్తూ పచ్చునూర్ గ్రామ రైతులు ప్రజలతో మంచి పేరు సంపాదించుకున్నారు. పెద్ద కుమారుడైన రఘు మృతి చెందిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. మృతి చెందిన రఘు గతంలో విధుల్లో భాగంగా మూడుసార్లు విద్యుత్ షాక్ గురైనప్పటికీ పెను ప్రమాదం నుండి తప్పించుకున్నాడని స్థానికులు అనుకుంటున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బిజెపి ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. హిందూ, ముస్లిం మహిళా సోదరీమణులు రక్షాబంధన్ సందర్భంగా బిజెపి నాయకులకు, కార్యకర్తలకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, పల్లె సదానందం, చౌదరి మహేందర్, జంగా చక్రధర్ రెడ్డి, ఎల్లంపల్లి శ్రీనివాస రావు, మోటం నర్సింగ్, అక్క పెల్లి క్రాంతికుమార్, శ్రీనివాస్ గౌడ్, కామ మహేందర్, రేవెల్లి సందీప్, భూషణ వేణి మనోహర్, గుర్రాల హరీష్, దాసరి శ్రీకాంత్, వెంకటకృష్ణ, పెరిక సతీష్, మహిళా సోదరమణులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి అడ్డంగా దుకాణాలు

### -భక్తుల ఆందోళన

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణం మార్కెట్లోని ప్రముఖ భవానీ శంకర శ్రీనివాసా ఆంజనేయస్వామి దేవాలయం కి అడ్డంగా షెడ్లు వేసుకొని కూరగాయల దుకాణాలు నిర్వహిస్తూ భక్తులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపిస్తూ శనివారం పెద్ద ఎత్తున భక్తులు ఆందోళనకు దిగారు. మార్కెట్లో అతి పురాతనమైన వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ప్రతిరోజు వందలాది మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. కోరిన కోర్కెలు తీరుతాయని ప్రతి శనివారం 101 ప్రదక్షణలు చేస్తుంటారు. వివిధ పండుగల సందర్భంలో వందలాదిమంది భక్తులు దర్శనానికి వస్తుంటారు. అయితే కొంతమంది దేవాలయ ప్రవేశ ద్వారానికి ఆనుకొని అక్రమంగా షెడ్లు వేసుకొని కూరగాయల వ్యాపారాన్ని నిర్వహిస్తూ భక్తులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, షెడ్లను పక్కకు జరిపించాలని గత కొంతకాలంగా మున్సిపల్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులు, ధర్మకర్తల మండలి సభ్యులు, వివిధ హిందూ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున రోడ్డుమీదకు వచ్చి బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దేవాలయం ముందు వ్యాపారుల షెడ్లను తొలగించి దేవాలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఆలయ ఈవో మున్సిపల్ కమిషనర్ ను లిఖిత పూర్వకంగా కోరారు. భక్తుల ఆందోళన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు చేరుకొని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రెండు రోజుల్లో దేవాలయం ముందు ఉన్న షెడ్లను తొలగిస్తామని మున్సిపల్ అధికారులు హామీ ఇవ్వడంతో భక్తులు ఆందోళన విరమించారు.

# జువ్వాడి కృష్ణారావుకు రాఖీ కట్టిన మహిళా అధ్యక్షురాలు



**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో శనివారం రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చింత రూపలత, పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, చింత అశోక్, ఎంబేరి సత్యనారాయణ లకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నాకు నీవు రక్ష నీకు నేను రక్ష మనమందరం దేశానికి రక్షా అంటూ అన్న చెల్లెలు రాఖీ కట్టి తన అనుబంధాన్ని నెమరు వేసుకుంటుందని, రక్షాబంధన్ పండుగ వేళ చెల్లితో రాఖీ కట్టించుకున్న అన్నా చెల్లెల అనుబంధం వెలకట్టలేనిది ఈ పండుగ మధుర స్మృతులు సంవత్సరం మొత్తం ఉంటాయనడంలో సందేహం లేదన్నారు. చెల్లి ఆత్మీయంగా కట్టిన రాఖీని అన్న పదిలంగా దాచుకొని వాటి మధుర స్మృతులను తలుచుకుంటూ కష్టాలను లెక్కచేయకుండా అన్ని రంగాల్లో విజయం సాధించుకుంటారన్నారు. కోరుట్ల నియోజకవర్గ సోదర సోదరీమణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**





రక్షా బంధన్, అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే పండుగ, ఈ పండుగ ను పట్టణంలోని చిన్న పెద్ద తేడా లేకుండా అన్నదమ్ములకు అక్క చెల్లెలు రాఖీలు కట్టి రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు రాఖీలు కట్టుకుని ఈ రోజున సోదరీమణులు తమ సోద రులకు రాఖీ కట్టి, వారి ఆయురా రోగ్యాలు, సుఖశాంతులు కోరు కుంటారు. సోదరులు కూడా తమ సోదరీ మణులకు బహుమతులు ఇచ్చి, వారిని రక్షిస్తామని వాగ్దానం చేస్తారు. రాఖీ పండుగ సోదరీమణులు, సోదరుల మధ్య ఉన్న ప్రేమ మరియు బంధాన్ని బలోపేతం చేస్తుందని,రాఖీ కట్టడం ద్వారా, సోదరి తన సోదరుడిని కష్టాల నుండి రక్షించమని దేవుణ్ణి ప్రార్థిస్తుంది.రాఖీ పండుగ కుటుంబ సభ్యులందరికీ ఆనందాన్ని, సంతోషాన్ని తెస్తుంది. రాఖీ పండుగ వెనుక అనేక పురాణ గాథలు ఉండగా వాటిలో ఒకటి, మహాభారతంలో ద్రౌపది శ్రీకృష్ణుడికి రాఖీ కట్టిందని, అది వారి అనుబంధానికి గుర్తుగా నిలిచిందని చెబుతారు.ఇంకొక కథనం ప్రకారం, రాక్షసులను జయించిన తరువాత ఇంద్రుడు తన భార్య శచీదేవి చేతికి రాఖీ కట్టించుకున్నాడని చెబుతారు.

# ఘనంగా జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మడి రవి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిల గెలుపు కోసం కృషి చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమలను ప్రజలకు తెలియజేసే కార్యక్రమం చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, యూత్ సభ్యులు మార్గం నవీన్, డప్పు ప్రేమ్ సాగర్, దుంపల శ్రీనాథ్, మ్యాకల రాజు, జవ్వాజి జయంత్, ఎండీ కభీర్, మహేందర్, మధుకర్, రాజేందర్, రామస్వామి, మెందు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. .

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### అధికారులు రోజు పరిశీలించాలి ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.!!!జగిత్యాల పట్టణ 17వ వార్డులో 10లక్షలతో , 18వ వార్డులో 10లక్షలతో శనివారం సిసి రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ !!!రక్షా బంధన్ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి రాఖీ కట్టి శుభా కాంక్షలు తెలిపిన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, మెప్మా సిబ్బంది,మహిళలు తదితరులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ సి సి రోడ్డు డ్రైనేజీ స్లాబ్ తో రోడ్డు వెడల్పు తో ప్రజలకు సౌకర్యం.డబల్ బెడ్ రూం ఇండ్ల కి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నా...కరెంట్ ,విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అధికారులతో చర్చించడం జరిగింది అని చర్యలు తీసుకుంటున్నారు అన్నారు.ఉమ్మడి జిల్లా లో అత్యధిక ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జగిత్యాల కు. మహాలక్ష్మి సన్న బియ్యం ఉచిత కరెంట్ ఇందిరా మహిళా శక్తి పథకాలతో మహిళలకు పెద్ద పీట.అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తాం.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,,, శ్రీనివాస్, చుక్క నవీన్,ప్రభాత్ సింగ్ ఠాగూర్,, వరుణ్ ,, అనిల్ మాజీ కౌన్సిలర్ లు,వార్డు నాయకులు, అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక

### రక్షాబంధన్.. ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్. ప్రభాతవార్త .ఆగస్టు౦9** రాఖీ పౌర్ణమి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు రాఖీ కట్టి వారికి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ :అన్నా చెల్లెలు, అక్కా తమ్ముల ఆత్మీయ అనుబంధానికి రక్ష బంధన్ ప్రతీకగా నిలుస్తున్నదన్నారు.. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను తమ సోదరీమణులుగా భావించి, అండగా ఉన్నప్పుడే అందరికీ నిజమైన సార్ధకత లభిస్తుందన్నారు..సోదర, సోదరీమణులు ఒకరికొకరు అండగా, అప్యాయతలు నిండుగా చేసుకునే పండుగ రాఖీ పౌర్ణమి అన్నారు., తన సోదరుడు గొప్పగా ఉండాలని, తనకు కొండంత అండగా నిలవాలని ఆకాంక్షి స్తూ సోదరి కట్టే రక్ష ఈ రాఖీ.. రాఖీ పండుగ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు..మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని,మహిళల సంక్షేమానికి కట్టుబడి అనేక పథకాలు రూపొందించింది అని అన్నారు. ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం, 500 గ్యాస్ సిలిండర్, వడ్డీ లేకుండా డ్వాక్రా రుణాలు అందిస్తుందని తెలిపారు..

# కోరుట్ల వార్త

# కొనసాగుతున్న మానసా దేవి సహిత నవనాగ, గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్టాపన మహోత్సవాలు



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ సాయిరామ ఆలయంలో మానసా దేవి సహిత నవనాగ, గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్టాపన మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం ఉదయం ఆలయ అర్చకులు రమేష్ శర్మ, శివపురం వినయ్ శర్మ, నారాయణ శర్మ, భరద్వాజ శర్మలు గణపతి పూజ, శనివారం శ్రావణ పౌర్ణమి, రోజున జలాధివాసము ధాన్యాధివాసం, పుష్ప, ఫల, శయ్యాధి వాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాలే నరసయ్య, ఆలయ డైరెక్టర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వెంకటేశ్వర ఆలయంలో గరుడసేవ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయంలో శనివారం గరుడసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ యతిరాజం నర్సయ్య మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే విధంగా ప్రతి నెల పౌర్ణమి రోజు సాయంత్రం దేవాలయం లో గరుడ సేవ పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శోభాయాత్రకు మహిళా, భక్తులు మంగళహారతులతో స్వామికి ఘన స్వాగతం పలకారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు, ఆలయ అర్చకులు నరసింహాచారి, ఈవో విక్రం, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు


# ఈనెల 11న 19 లోపు పిల్లలందరికి నులిపురుగు మాత్రలు వేసుకోవాలి

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంతో పాటు 26 గ్రామాల్లోని 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరు ఈనెల 11న జాతీయ నులి పురుగుల దినోత్సవం రోజు నులిపురుగు మాత్రలు వేసుకోవాలని వీణవంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు వరుణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆర్ఎంపి పి.ఎం.పిలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రికి లేఖ రాసిన జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్రంలో ఆర్ఎంపి పిఎంపి లకు ప్రత్యేక శిక్షణ ద్వారా గుర్తింపు కల్పన ప్రాథమిక వైద్య సహాయకులుగా గుర్తింపు కార్డులు జారీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి శనివారం లేఖ రాశారు . ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద వర్గాలు భారత పౌరులందరికి విద్యా వైద్యం ఉచితంగా కల్పింపచేయబడేవిధంగా భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విషయం తెలిసిందే ఈ రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ స్థాయిల్లో గ్రామస్థాయి నుండి పల్లె పట్నం తోడు జిల్లా రాష్ట్రస్థాయిలో టీచింగ్ హాస్పిటల్స్ మదర్ అండ్ చైల్డ్ కేర్ నిమ్స్ టీమ్స్ ఇతర ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రుల ద్వారా సేవలందిస్తున్నప్పటికి ప్రాథమిక స్థాయిలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం పట్టణ ప్రాంతాల్లో నిరుపేదవర్గాలు నివాసితమై ఉండే ప్రాంతాల్లో ఆర్.ఎం.పి పి.ఎం.పి లపైన వైద్య సేవలకు ఆధారపడి ఉంటుంది ముఖ్యంగా సీజనల్ వ్యాధులతోపాటు కరోనా సమయంలో ఇతరత్రా వైద్య సేవలు ప్రాథమిక దశలో ఆర్.ఎం.పి పిఎంపి లు అందిస్తున్న సేవలు అభినందించదగ్గవని అని ఈ పరిస్థితులలో ఆర్.ఎం.పి పిఎంపి లు నిరుపేద వర్గాలకు క్షేత్రస్థాయిలో, ప్రాథమికంగా వైద్య సేవలు అందిస్తున్నప్పటికి వారికి అధికారికంగా గుర్తింపు లేకపోవుటతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యలకు పరిష్కార దిశగా ఉమ్మడి రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆర్.ఎం.పి పి.ఎం.పి లుగా వైద్య సేవలు అందిస్తున్న వారికి జిల్లాస్థాయిలో ప్రత్యేకంగా శిక్షణ కల్పిస్తూ వారికి ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందినటువంటి వైద్య సహాయకులుగా ఐడెంటి కార్డులు అందింపచేసే విధంగా గతంలో ప్రభుత్వపరంగా ఉత్తర్వులు జారీ చేయబడినప్పటికి రాష్ట్ర విభజన తదుపరి అట్టి ఉత్తర్వుల అమలుకు సంబంధించి గత ప్రభుత్వం ఏవిధమైన చొరవ తీసుకోలేకపోవుటతో ఇప్పటికి కూడా క్షేత్రస్థాయిలో ప్రాథమికంగా వైద్య సేవలు అందిస్తున్న ఆర్.ఎం.పి పిఎంపీలు ఇబ్బందులు సమస్యలు ఎదుర్కొంటున్నారని అందువలన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులుగా రాష్ట్ర శాసన సభ ఎన్నికల సమయంలో క్షేత్రస్థాయిలో ప్రాథమికంగా వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపి పిఎంపిలకు ప్రత్యేక శిక్షణ ద్వారా వారికి అధికారికంగా గుర్తింపు కల్పింప చేయబడేవిధంగా గుర్తింపు కార్డులు కల్పింపచేయబడుతాయని పేర్కొనబడినవిధంగా కార్యక్రమం అమలు దిశగా విడతల వారిగా జిల్లాస్థాయిలో ఆర్ఎంపి పిఎంపి లుగా వైద్య సేవలు అందిస్తున్న వారి వివరాలు సేకరించి వారందరికి దశలవారీగా శిక్షణా కార్యక్రమాన్ని కల్పించి గుర్తింపు కార్డు ల కల్పనకు తగు చర్యలు చేపట్టగలరని కోరారు

## ఎమ్మెల్యే కు రాఖీ కట్టి.. అభిమానం చాటినా మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాళ జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తోబుట్టువుల ప్రేమానురాగాలకు ప్రతీక అయిన రాఖీ పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకొన్నారు. రక్షాబంధన్ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా, సంజయ్ కుమార్ కి మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి ఆడువాల జ్యోతి లక్ష్మణ్ రాఖీ కట్టి అభిమానం చాటుకొన్నారు. మహిళల ఆత్మగౌరవం పెంచేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కి, హర్షం వ్యక్తం చేశారు. మహిళల ఆత్మగౌరవం పెంచేలా తెలంగాణలో మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం తో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ శాఖ ఇంజనీర్ సుదర్శనం

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని కోల్వాయి సబ్ స్టేషన్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఫీడర్ బ్రేకర్ ను శుక్రవారం రోజున విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శనం ప్రారంభించారు. ఇకపై గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సుదర్శనం మరియు మండల ఎలక్ట్రిక్ ఇంజనీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తుంగూర్ మరియు కందనకుంట ఒకే ఫీడర్ మీద ఉందని దీనివల్ల కొంత అంతరాయం సమస్య ఏర్పడిందని, నూతన ఫీడర్ బ్రేకర్ ఏర్పాటుతో తుంగూరు మరియు కందేన కుంట గ్రామాల్లో విద్యుత్ అంతరాయం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఈ గంగారం , ఏడీఈ హరీష్ , ఏడిఈ సింధూర శర్మ , ఏడిఈ ఈ.ఎల్.పి రాజు ఏ.ఈ శ్రీనివాస్ , గ్రామాల లైన్ మెన్ లు సతీష్, సత్యం, చంద్రం, శేఖర్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన భజన కార్యక్రమం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:





జిల్లా కేంద్రం కూరగాయల మార్కెట్ లోని శ్రీ శ్రీనివాసాంజనేయ, భవాని శంకర దేవాలయంలో, పునః ప్రారంభమైన శనివారం సత్సంగం ఈరోజు శ్రావణ శనివారం మూడవ వారం ఎంతో వైభవంగా జరిగింది. విన సొం పైన భజనలతో ఆలయం మారుమోగింది ఈ కార్యక్రమంలో సత్సంగ్ నిర్వాహకులు జిల్లా ప్రభాకర్, ఆకుబత్తిని గౌరి శ్రీనివాస్, పల్లెర్ల ఉమాపతి, గుడిగందుల వెంకన్న, ఆలయ నిర్వాహకులు బాసెట్టి లవ కుమార్, మంచాల రాంగోపాల్, రాజు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు మాతలు పాల్గొన్నారు.

## సాంప్రదాయబద్ధంగా రక్షాబంధన్ వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త



రక్షాబంధన్ పర్వదిన వేడుకలు మండలలో శనివారం ఘనంగా సాంప్రదాయ బద్దంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని అనాధి కాలం నుండి వస్తున్న ఆచార, సాంప్రదాయాలకు అనుగుణంగా వేడుకను జరుపుకున్నారు. అన్నా చెల్లెల్ల అనుబంధానికి ప్రతీకగా వేడుకలను ఉదయం నుండి తెలంగాణ ఆడపడుచులు వయోబేదం లేకుండా తమ సోదరులకు రాఖీలు కట్టి అనుబంధానికి చాటుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఉదయం నుండే మండలంలో రాఖీ పౌర్ణమి సందడిగా నెలకొంది.

## వీడియోలు తీసి దుష్ప్రచారం చేయడం సరికాదుజిల్లాలో ఎరువులకు కొరత లేదు

### -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రుద్రంగి ప్రభాతవార్త:

యూరియా కోసం మేము దుకాణానికి వెళ్తే కొందరు వ్యక్తులు వచ్చి మాతో బలవంతంగా మాట్లాడించి. వీడియో తీశారు ఎరువుల కొరత ఉందని, మిగతా విషయాలు చెప్పాలని ఒత్తిడి చేశారు. అవే వీడియోలు టీవీ ఛానెల్ లో ప్రసారం చేశారు. ఇక్కడ మాకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేదు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సాగులో ఎలాంటి ఇబ్బందులు రాకుంట చూసుకుంటున్నారు. మాతో కావాలని మాట్లాడించి దుష్ప్రచారం చేయడం సరికాదంటూ పలువురు రైతులు రుద్రంగిలో శనివారం తెలిపారు. రుద్రంగిలో ఎరువుల కొరత ఉందని గంటల తరబడి రైతులు వాటికోసం వేచి చూసి ఇబ్బంది పడుతున్నారని ఓ టీవీ ఛానల్ లో పలువురు రైతులు తమ అభిప్రాయాన్ని చెప్పినట్లు శుక్రవారం రాత్రి ప్రసారాలు చేశారు. కావాలనే ఓ మీడియా సంస్థ రైతులతో బలవంతంగా మాట్లాడించి. వాటిని ప్రసారం చేసింది ఆ రైతులే శనివారం మీడియా ఎదుటకు వచ్చి తమతో కావాలనే మాట్లాడించారని స్పష్టం చేశారు. ఎరువుల కొరత ఉందని కావాలనే ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలో దుష్ప్రచారం చేయడం సరికాదని పేర్కొన్నారు. జిల్లాలో సాగుకు అనుగుణంగా అందుబాటులో యూరియా నిలువలు ఉంచామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. రుద్రంగి మండలంలో ఎరువుల కొరత లేదని, రైతులు సంయమనం పాటించాలని కోరారు.

## ఆలయానికి నిర్మాణానికి తన వంతు సహాయాన్ని అందిస్తాననన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి బావజీపల్లె గ్రామంలో హనుమాన్ ఆలయానికి భూమిపూజలో పాల్గొని ఆలయానికి నా వంతు సహాయం అందిస్తానని తెలిన మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి వారి వెంట జగిత్యాల అర్బన్ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రాముల గంగాధర్ జున్ను రాజేందర్ బ్లాక్ కాంగ్రెస్ గాజంగి నందన్న రవి శ్రీనివాస్ తిరుపతి శంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు

## సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ 25వ వార్డు లో 6 లక్షలతో నూతనంగా వేసిన సీసీ రోడ్డు ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .వార్డు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ని శాలువా తో సత్కరించిన వార్డు సభ్యులు. వార్డు అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆరుముల్ల పవన్, వార్డు సభ్యులు భాస్కర్ రావు, రాజు రావు, శ్రీకాంత్,, మాజీ కౌన్సిలర్ లు కుసరి అనిల్, గుర్రం రాము, జుంబర్తి రాజ్ కుమార్, నాయకులు చందా పృథ్వీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకర విద్యుత్ నెట్వర్క్ మరమ్మతుల ప్రక్రియకు శ్రీకారం

-విద్యుత్ ప్రమాదాల సమూల నిర్మూలనే లక్ష్యం

- ప్రతీ సెక్షన్లో కనీసం రోజుకు రెండు చోట్ల సరిదిద్దాలి

- కదిలిన విద్యుత్ యంత్రాంగం

మెట్ పల్లి,ప్రభాతవార్త:





ప్రస్తుత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం రూపుదిద్దు కున్నా.. రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ ప్రమాదాలను సమూ లంగా నిర్మూలించ డానికి,ఏళ్ల తరబడి మిగిలిపోయిన, పాతబడి పోయి దుర్భరంగా, ప్రమాదక రంగా ఉన్న నెట్వర్క్ ను సరిదిద్దే ప్రక్రియకు ఎన్పీడీసీఎల్ యంత్రాంగం కార్యాచరణ ప్రణా ళిక సిద్ధం చేసింది. వివరాల్లోకి వెళితే.. ప్రతి విద్యుత్ సెక్షన్లో కనీసం రోజుకు రెండు చొప్పున ప్రమాదాలకు అవకాశం ఉన్న స్థలాలను కనుగొని వాటిని సరిదిద్ది ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి క్షేత్రస్థాయి ఇంజనీర్లు, సిబ్బందికి లక్ష్యాన్ని నిర్దేశించారు. మనుషుల ప్రాణాలు చాలా విలువైనవని, భవిష్యత్తులో ఒక్క ప్రాణం కూడా అస్తవ్యస్తమైన నెట్వర్క్ వల్ల పోవడానికి వీలులేదని, అలా జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

### ప్రమాదాలకు కారణాలుగా భావిస్తున్న ముఖ్యమైన పారామితులు (వల్నరబుల్ లొకేషన్లు) ఇవీ...

అస్తవ్యస్తంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ స్ట్రక్చర్లు, తుప్పు పట్టి పాడైపోయిన ఎర్తు పైపులు, వంగిపోయిన స్తంభాలు, వదులుగా వేలాడుతున్న తీగలు, రెండు స్తంభాల మధ్య దెబ్బై మీటర్ల కంటే ఎక్కువ నిడివి ఉన్న వాటి నడుమ మధ్యంతర స్తంభాలు, సిమెంటు ఊడిపోయి ఇనుప రాడ్లు తేలిన స్తంభాలు, ఇరువైపుల నుండి విద్యుత్ సరఫరా కలిగియున్న ఫీడర్ల యొక్క డబుల్ ఫీడింగ్ పాయింట్ల వద్ద ఒక స్పాన్ లో విద్యుత్ నిర్వీర్యం చేయడం, ఒకే స్తంభం పై ప్రయాణిస్తున్న హెచ్ఎల్టీ లైన్ల మధ్య దూరం కనీసం ఐదు అడుగులు ఉండేలా చూడడం, ఇళ్లకు దగ్గరగా, ఇండ్ల మీదుగా వెళ్లే లైన్లను కనీస దూరానికి మార్చి మనుషులు షాక్ కు గురికాకుండా చూడడం, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల వెంట లైన్లు క్రాస్ అయినప్పుడు భూమి నుండి ప్రామాణిక ఎత్తును పాటించడం, ఎత్తు తక్కువగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెలను పెంచడం, సిబ్బంది స్వయం రక్షణ జాగ్రత్తలు తీసుకోవడం.. ఇలా 12 ముఖ్యమైన సమస్యలుగా గుర్తించారు.

### నడుం బిగించిన యంత్రాంగం

గత రెండు మూడు రోజుల నుండి డివిజన్ వ్యాప్తంగా ప్రతి సెక్షన్లో స్థానిక క్షేత్ర స్థాయి సిబ్బంది తాము గుర్తించిన సమస్యలను ఆన్లైన్లో నమోదు చేసి వాటిని సరిదిద్దే పనికి ఉపక్రమించారు. చిన్న పనులు సిబ్బంది నిర్వహిస్తూ, పెద్దవాటిని కాంట్రాక్టర్ల ద్వారా చేపిస్తూ రోజువారీగా అప్లోడ్ చేస్తున్నారు. ఈ సెక్షన్లో ప్రతిరోజు ఏ పని జరుగుతున్నది అన్న విషయం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పనులు వేగవంతం చేయడానికి యాజమాన్యం దిశా నిర్దేశం చేస్తున్నది...



### ఈ పనుల వల్ల చేకూరే ప్రయోజనాలు

ఏళ్ళ తరబడి పేరుకుపోయిన పాత నెట్వర్క్ ను సరిదిద్దడం వల్ల విద్యుత్ ప్రమాదాలనుండి మనుషులను, మూగజీవాలను రక్షి ంచవచ్చు. ముఖ్యంగా విద్యుత్ సంస్థ పట్ల వినియోగదారుల్లో ఒక మంచి నమ్మకం ఏర్పడుతుంది. సంస్థ పేరు ఇనుమడిస్తుంది. జాతీయ స్థాయిలో డిస్కంల పనితీరు మెరుగు పడటం వల్ల పరపతి రేటింగ్ పెరిగి ప్రభుత్వాలు, వివిధ ఆర్థిక సంస్థల ద్వారా ప్రయోజనాలు పొందే అవకాశం ఉంది.దీంతో అంతిమంగా వినియోగదారులే లబ్ది పొందుతారు...

### పొలం బాట

క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకోవడానికి నేరుగా రైతుల వద్దకే వెళ్ళి మాట్లాడి తక్షణం పరిష్కరించడానికి ప్రతి వారం ఒక రోజు పొలం బాట కార్యక్రమం రూపొందించబడింది. అధికారులు, సిబ్బంది, కార్మికులు గుర్తించబడిన ప్రమాదాలకు ఆస్కారం ఉన్న లైన్ లను సరిదిద్దడం వల్ల వినియోగదారులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ట్రాన్స్ఫార్మర్ ఓవర్ లోడ్ సమస్యలు, సామర్థ్యం పెంపుదల, అదనపు ట్రాన్స్ఫార్మర్ల మంజూరు, కొత్త కనెక్షన్ల విడుదలలో వేగం, రైతులు విద్యుత్ సిబ్బంది కి సమాచారం లేకుండా, స్వయంగా ట్రాన్స్ఫార్మర్లపై ఫ్యూజ్ లు మార్చే ప్రక్రియలో విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తం చేయడం,ఆపదలకు ఖచ్చితంగా స్థానిక సిబ్బందికి సమాచారం ఇవ్వడం మొదలగు జాగ్రత్తలు, విషయాలు రైతుల దృష్టికి తేవడం జరుగుతుంది.ఈపొలం బాట మంచి సత్ఫలితాలను ఇస్తుందనడంలో సందేహం లేదు.

### ఇది నిరంతర ప్రక్రియ

**జి.మధుసూదన్, డిఈ,మెటుపల్లి.**



విద్యుత్ యాజమాన్యం ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో సిబ్బందిని కార్యోన్ముఖులను చేస్తూ,విద్యుత్ ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాము. ఇది నిరంతర ప్రక్రియ గా కొనసాగిస్తాం. స్వయం రక్షణ జాగ్రత్తలు తీసుకోకుండా పని చేసే సిబ్బందిని గుర్తించి వారి జీతం నుండి రూ.3 వేలు కోత విధిస్తున్నాం.

### గొప్ప భవిష్యత్తుకు పునాది

**దురిశెట్టి మనోహర్, ఏడీఈ, మెట్పల్లి**



డివిజన్ పరిధిలోనిప్రతీ గ్రామంలో చేపడుతున్న ప్రమాదకర నెట్వర్క్ ను సరిదిద్దె ప్రక్రియ ఒక మంచి పరిణామం. రాబోయే కాలంలో విద్యుత్ ప్రమాదాలను జీరో స్థాయికి తగ్గించాలనేదే మా లక్ష్యం. అందుకు సిబ్బంది సమర్థవంతంగా సేవలు అందిస్తున్నారు.ఈ పనుల ద్వారా వినియోగదారులు,రైతుల అభిమానం చూరగొంటాం అని తెలిపారు.

# మెట్‌పల్లి వార్త

## పీ.ఎం శ్రీ పాఠశాలలో పచ్చని చెట్లతో రక్షాబంధన్ వేడుకలు

**మొక్కలకు రాఖీలు కట్టిన విద్యార్థులు**

బీర్ పూర్ ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా బీర్ పుర్ మండల కేంద్రంలోని పి.ఎం.శ్రీ .ఎం.పి.పి.ఎస్ ప్రాథమిక పాఠ శాలలో ప్రధానోపాధ్యా యులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుద ర్శన్ ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం ఆధ్వర్యంలో ప్రకృతితో మమేకమై రక్షాబంధన్ వేడుకలను నిర్వహిం చడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగాహెచ్ఎం మాట్లా డుతూ రాఖీ పౌర్ణమి పండుగ యొక్క ప్రాధాన్యత చరిత్ర సంస్కృతి సోదర సోదరి మధ్య ప్రేమ, స్నేహం,ఆత్మీయత ,అనుబంధం గూర్చి విద్యార్థులకు అవగాహన చేశారు, విద్యార్థులు"నేను నీకు రక్ష నీవు "నాకు రక్ష మన ఇద్దరం కలిసి దేశానికి రక్ష ,అలాగే ప్రకృతి ఒడిలో దాగివున్న మొక్కలను,చెట్లను సంరక్షి ంచడం లో ప్రకృతి ప్రేమికులుగా పాఠశాల ఆవరణలో ఉన్న వివిధ రకాల మొక్కలకు చెట్లకు విద్యార్థులు ఎవరు నాటిన మొక్కలకు వారు ఉత్సాహంతో రాఖీలు కట్టడం జరిగింది ,విద్యార్థులచే "మేము మొక్కలకు రక్ష మొక్కలు మాకు రక్ష "మనమందరం కలిసి పాఠశాలకు పర్యావరణానికి రక్షణగా ఉంటామని తద్వారా మానసిక ఉల్లాసంతో, ఆరోగ్యంతో నాణ్యమైన విద్యను పొందుతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేపించినట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.అనంతరం ప్రధానోపాధ్యాయుడు జూపాక సుదర్శన్ పాఠశాల ఆవరణలో ఉన్న వేప మొక్కలకు మరియు కిచెన్ గార్డెన్ లో ఉన్న టమాట మొక్కలకు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రకృతి ప్రేమికుడిగా రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ప్రోత్సహించి అభినందించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ,ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి భానోవతు స్వరూప, షేక్ రజియా,బి. లలిత, బి మోనిక మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

యూత్ కాంగ్రెస్ 65 వసంతాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కొమిరెడ్డి రాములు నివాసంలో శనివారం ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పెంట ప్రణయ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పెంట ప్రణయ్ తేజ మాట్లాడుతూ... పార్టీకి జవసత్వాలు,క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతకు యూత్ కాంగ్రెస్ కీలకమైనదని పేర్కొన్నారు. సంస్థాగత ఎన్నికలలోనూ అటు సార్వత్రిక ఎన్నికలలోను పలుమార్లు యూత్ కాంగ్రెస్ గేమ్ చేంజర్ లా పనిచేసి ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాండ్లు యాదవ్ ,ఎన్ ఎస్ యూ ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ పటేల్, జిల్లా జనరల్ సెక్రెటరీ వెల్కమ్ శివ,నాయకులు అబ్బ రాహుల్,ఆల్గాట్ సాయికుమార్, సమీర్, థాయ్యాన్, సమీర్ సర్కార్,గబ్బర్ , శివ ,సాయి,మనోజ్, ఉపేందర్ సింగ్ ప్రభాస్ సింగ్ ,కాశి, జగదీష్, వసంత్,లక్ష్మణ్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసి హక్కులను పరిరక్షించాలి

బయ్యారం,ఆగస్టు9,ప్రభాతవార్త:

ఆదివాసి హక్కులను పరిరక్షించాలని జేఏసీ చైర్మన్ వర్స ప్రకాష్ అన్నారు. ప్రపంచ ఆదివాసి హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని బయ్యారం కొత్తపేట గ్రామాల్లో కొమురంభీం విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. మండల జెఎసి కమిటీ ఆధ్వర్యంలో కొత్తపేట గ్రామంలో కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలతో కొత్తపేట కరెంట్ ఆఫీస్ నుండి గంధంపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ఈసం నారాయణ, పూనెం శ్రీనివాస్, ఈసం వెంకటేశ్వర్లు, తుడుందెబ్బ వట్టం ఉపేందర్, వేప సీతయ్యలు పాల్గొని మాట్లాడుతూ ఆదివాసి హక్కుల దినోత్సవం రోజున హక్కుల పరిరక్షణకై ఆదివాసి సమాజం ఏకగ్రీవంగా తీర్మానం చేశామన్నారు. తీర్మానాన్ని ట్రైబల్ అడ్వైజరీ కమిటీ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాష్ట్రపతికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రమణ లక్ష్మయ్య, శ్రీనాథ్, వెంకటేశ్వర్లు, ఊకె పద్మ, కోటయ్య, నారాయణ, అలెం కృష్ణ, సోమేష్, నాయకులు ఆదివాసి ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా రోడ్డు మరమ్మత్తు పనులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని వల్లంపట్ల గ్రామ ప్రజలు శనివారం స్వచ్ఛందంగా రోడ్డు మరమ్మత్తు కార్యక్రమంలో పాల్గొని శబాష్ అనిపించుకున్నారు.గ్రామం నుండి ఓబులాపురం వెళ్లే దారి పూర్తిగా దెబ్బ తినడముతో రోడ్డు రవాణా సంస్థ సిరిసిల్ల డిపో బస్సులను నిలిపి వేసింది.గత నాలుగు రోజుల నుండి ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులకు చలించి మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ వెంకటనరసింహారెడ్డి శనివారం స్పందించారు.గ్రామానికి చెందిన జెసిబి,ట్రాక్టర్ యజమానులతో మాట్లాడి స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొన్నారు.జెసిబి సాయముతో మట్టిని ట్రాక్టర్ల ద్వారా తరలించి రోడ్డు చదును చేశారు.సహకరించిన మాజీ సర్పంచ్ అనసూర్య నర్సింహా రెడ్డి, జె



సిబి యజమాని కుర్ర రమేష్, ట్రాక్టర్ యజమానులుగుర్రం భూమిరెడ్డి,పండుగ భాస్కర్,కడదుల రాజయ్య, మహమ్మద్ బాషు,కట్ట శ్రీకాంత్ రెడ్డి,కుర్ర రఘు,ఒగ్గు రామకృష్ణ,కర్ల వేణు,నాయిని ప్రదీప్,ముద్దాల అభిషేక్,లకపాక నరసయ్య, మారుపాక వంశీలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.




## వైభవంగా సామూహిక గాయత్రి ధార



గంభీరావుపేట, ప్రభాతవార్త:

సామూహిక గాయత్రి ధారణ శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయంలో వైభవంగా జరిగింది. రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని పద్మశాలి సంఘంలోని పలువురు సభ్యులు భక్తిశ్రద్ధలతో గాయత్రి ధారణ గావించారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు జంగం విద్యాసాగర్ సంఘ సభ్యులతో గాయత్రి ధారణ చేయించారు. అనంతరం రక్షాబంధన్ వేడుకలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘానికి చెందిన పలువురు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో రక్షాబంధన్

ఇల్లంతకుంట,ప్రభాతవామ్తండల

కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఆధ్వర్యంలో శనివారం రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా జిల్లా వ్యవస్థ ప్రముఖ్ మండే మల్లికార్జున స్వామి హాజరయ్యారు. రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యతను వివరించి,సోదర-సోదరీమణుల బంధాన్ని సాంప్రదాయాల పరిరక్షణలో సమాజం పాత్రను వివరించారు.పంచ పరివర్తన అంశాలైన పర్యావరణ పరిరక్షణ,కుటుంబ వ్యవస్థ బలోపేతం,సామాజిక సమరస్యత,స్వదేశీ ఉత్పత్తుల వినియోగం,పౌర నియమాలు పాటించటం గురించి విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఖండ కార్యవహ్ తాటిపెల్లి మహేష్,కాసుపాక కిషన్, నాగసముద్రాల బాలకృష్ణ, బొల్లం ధనుంజయ్, కంకటి శ్రీకాంత్,స్వయం సేవకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

భువనగిరి రూరల్ ఆగస్టు 9 ప్రభాతవార్త

:ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, గిరిజన శాఖ అధికారి నాగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాల నుంచి అణిచివేతకు గురవుతూ అభివృద్ధికి నోచుకోని గిరిజన ఆదివాసి బతుకుల్లో వెలుగులు నింపినటువంటి అనేకమంది త్యాగమూర్తుల ఫలితమె నేడు ఆదివాసి గిరిజనులు హక్కులను ఆత్మ గౌరవాన్ని అనుభవిస్తున్నారాని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఇంకా అభివృద్ధికి నోచుకోలేని గూడాలు ఇప్పటికీ కనీస మోలిక వసతులు గాని, రోడ్లుగాని, పాఠశాలలు లేని పల్లెలు ఉండటం చాలా బాధాకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య తోనే మన బతుకులు మారతాయని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు రాజేష్ నాయక్,ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు రాజేష్ నాయక్, మోహన్ బాబు,ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్, భాస్కర్ నాయక్,చిరంజీవి నాయక్, రాజు నాయక్, హాస్టల్ వార్డెన్ లు, విద్యార్థులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా నూలు పౌర్ణమి వేడుకలు

### నూలు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త





సిరిసిల్ల పట్టణంలో నూలు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు .నూలు పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని మార్కండేయ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జంజదారణ వేసుకున్నారు. సాయంత్రం మార్కండేయ శోభాయాత్ర లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. దేవాలయం నుండి నేతన్న విగ్రహం వరకు అందరితో కలివిడిగా నడుస్తూ ప్రతి నేతన్నతో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శోభాయాత్రలో పాల్గొని నేతన్న విగ్రహం నికి నేతన్న నేసిన వస్త్రం తో పాటు పూలమాల వేశారు . ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నేతన్నలను మార్కండేయ స్వామి చల్లగా చూడాలని కోరుకున్నారు. నేతన్నలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని అన్నారు. ఈ శోభాయాత్రలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, దూడం శంకర్, బొల్లి రామ్మోహన్, సంగీతం శ్రీనివాస్ , నాగుల సత్యనారాయణ, చొప్పదండి ప్రకాష్ , మండల సత్యం, ఆడెపు రవీందర్ , జిందం చక్రపాణి, గూడూరి ప్రవీణ్, ఎల్లే లక్ష్మీ మ్మనారాయణ, రవి పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు

## నిరసనలు, దీక్షలు చేస్తే అరెస్టులా

భువనగిరి రూరల్ ఆగస్టు 9 ప్రభాతవార్త

:స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని జిల్లా కేంద్రంలో శుక్రవారం శాంతియుతంగా నిరసన, దీక్ష చేస్తుంన్న బీసీ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామ్యకమని మాజీ సిపిఎం మండల కమిటీ సభ్యులు వడ్డేబోయినా వెంకటేష్ అన్నారు. బీసీలకు రాజకీయంగా, విద్యా, ఉద్యోగాల్లో సామాజిక న్యాయం కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన నలభై రెండు శాతం రిజర్వేషన్ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చోద్యం చూస్తూ మతోన్మాద రంగు పులుముతూ నియంతలా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా అన్ని రాజకీయ పార్టీలతో పాటు బిజెపి శాసనసభ్యులు కూడా ఆమోదం తెలిపారని, పార్లమెంటులో బిల్లును అడ్డుకోవడం బిజెపి ద్వంద వైఖరిని ప్రదర్శించడంతో తెలంగాణ ప్రజలను బిజెపి ప్రభుత్వం అవమానపరుస్తుందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేసి,నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసిన తీరును జిల్లా వ్యాప్తంగా అభ్యుదయవాదులు ,ప్రజాతంత్రవాదులు ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ రాష్ట్ర నేత జన్మదిన వేడుకలు

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండేపల్లి లోని ప్రభుత్వ వయో వృద్ధాశ్రమంలో తెలంగాణ ఉద్యమ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగ రావ్ జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వయో వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి,వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి,భోజనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో,సిరిసిల్ల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నాయకుడు చీటీ నర్సింగ రావు అని పేర్కొన్నారు.నిండు,నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గజబింకర్ రాజన్న,కోడి అంతయ్య,మాట్ల మధు,వలకొండ వేణు గోపాల్ రావు,జక్కుల నాగరాజు,గుగ్గిళ్ళ అంజయ్య,సిలివేరి నరసయ్య,నవీన్ రావ్,మోతే మహేష్,నందగిరి భాస్కర్,బండి జగన్,సిలివేరీ చిరంజీవి,అమర్ రావు,గుండు ప్రేమ్,చక్రి,అనిల్ గౌడ్,అఫ్రోజ్, వ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎగుర్ల ప్రశాంత్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ని ప్రధాని చెయ్యడమే లక్ష ్యంగా పనిచేయాలన్నారు.భవిష్యత్తులో రానున్న రాజకీయ కీలక పదవుల్లో యువత ముందుండాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,సీనియర్ నాయకులు మాందాటి తిరుపతి యాదవ్,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, పొన్నం ప్రకాష్ గౌడ్,బైరీ వేణు,కుమార్,ప్రశాంత్,చందు,రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతి కైనా రక్షాబంధన్ వేడుకలు శనివారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. రక్షాబంధన్ వేడుకలు పురస్కరించుకొని అన్నాచెల్లెళ్లు అక్క తమ్ముళ్లు రక్షాబంధన్ వేడుకలలో పాల్గొన్నారు. బంధువుల రాకతో పలు గ్రామాలు సందడి నెలకొన్నాయి. వచ్చి పోయే వాహనాలు బస్సుల రద్దీతో గ్రామాలు కళకళలాడాయి.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ చలిగల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి గత దశాబ్ద కాలం గృహ నిర్మాణ కార్యక్రమం పూర్తిగా స్తంభించిపోయిందని ఒక విధంగా గృహ నిర్మాణ శాఖను రద్దు చేశారన్నారు ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో 2004 2014 మధ్యకాలంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా స్యాచిరేషన్ ప్రాతిపదికన ఇల్లు లేని వంటి పతి నిరుపేదను ఒక ఇంటివారిని చేయాలని లక్ష్యం తో రాజకీయాలకు అతీతంగా గృహ నిర్మాణ కార్యక్రమం చేపట్టబడడం జరిగింది మళ్లీ నేడు రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రాతిపదికన ఇల్లు లేని నిరుపేదలు ఎవరైనా వారిని గుర్తించి పెరిగిన విలువలకు అనుగుణంగా ప్రతి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయబడే విధంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల నిర్మాణం మొదటి విడతగా తొలి దశలో చేపట్టడం జరుగుతుంది రాష్ట్రంలో దాదాపు 4 లక్షల పైచిలుకు ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది అన్నారు దశలవారీగా రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం రాష్ట్రం లోపల ఇల్లు లేని నిరుపేద వర్గాలు ఎవరూ లేకుండా అందరిని ఒక ఇంటి వారిని చేయాలని లక్ష్యంతోని రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం ఆనాడు ఏ ఇందిరమ్మ తల్లి సమాజంలో ఇల్లు లేనటువంటి నిరుపేదలు ఎవరు ఉండకూడదని గ్రామ గ్రామాన స్థలాలు సేకరింపచేసి గృహ నిర్మాణ కార్యక్రమం చేపట్టబడడం జరిగిందని అదే విధంగా ఇల్లులేని నిరుపేద వర్గాల వారి అందరికీ కూడా 5 లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణ కార్యక్రమం చేపట్టబడే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టబడడం అందులో భాగంగానే చలిగల్ గ్రామంలో ఇంటి నిర్మాణ కార్యక్రమానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారులబ్ధిదారులు అందరు కూడా 400 గజాల నుండి 600 గజాల లోపు చేసుకోవాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్ చలిగల్ గ్రామంతో పాటు రూరల్ మండలం లో ప్రధానంగా బాధ్యతలు తీసుకొని నిరుపేద వర్గాల వారందరికీ అండగా నిలిచే విధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాన్ని అమలు చేయబడే విధంగా ప్రయత్నం చేస్తున్నందుకు అభినందించారు వారికి తోడుగా నిలుస్తున్న పెద్దన్న కి వెంకన్న కి అందరికి ధన్యవాదాలు తెలిపారు గ్రామ పంచాయతీ కార్యదర్శులు లబ్దిదారులకు సూచనలు ఇస్తూ వారికి తోడుగా నిలుస్తున్నారు అని తెలిపారు

## మంత్రి అడ్లూరికి రాఖీ కట్టిన శోభారాణి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అన్నచెల్లి, అక్కతమ్ముళ్ల ప్రేమానురాగాలకు ప్రతీక అయిన రాఖీ పండుగను జగిత్యాల జిల్లాలో ఆనందంగా, సంతోషంగా జరుపుకొన్నారు. రక్షాబంధన్ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు పెగడపల్లి మాజీ జెడ్పీటిసి, మాజీ సర్పంచ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి రాఖీ కట్టి అభిమానం చాటుకొన్నారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ...మహిళల ఆత్మగౌరవం పెంచేలా ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం, గృహలక్ష్మి తో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కేబినెట్ లో ఉన్న లక్ష్మణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో లక్ష్మణ్ కుమార్ మంత్రిగా పర్యటిస్తూ అభివృద్ధి, సంక్షేమం తన రెండు కళ్ళు లాగా భావించి



నిరంతరం పాటుపడుతున్నారని ఆమే కొనియాడారు. లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో ఎస్సి, ఎస్టీ, మైనార్టీలు, వికలాంగుల సంక్షేమ శాఖకు మంత్రిగా న్యాయం చేస్తున్నారని అలాగే ధర్మపురి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని శోభారాణి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి బాబాజీ పెల్లి గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు హనుమాన్ ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని బ్రిటిష్ మొగలుల కాలంలో భారత ఆలయాలు ధ్వంసం చేయబడ్డాయని మన చరిత్రను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు మన ధర్మాన్ని సంస్కృతిని మనం కాపాడుకోవాలి మన మతాన్ని మనం ప్రేమిస్తూ ఇతర మతాలను ఆచారాలను గౌరవించాలి అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సదాశివరావు ప్రకాష్ శంకర్ శేఖర్ శాంతపురావు రవీందర్ రావు వెంకటేశ్వరరావు శ్రీకాంత్ గంగ నీలయ్య మహేశ్వర్ రావు రామ్ శంకర్ గ్రామ ప్రజలు హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉపాకర్మ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:





జిల్లా కేంద్రంలోజగిత్యాల అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉపాకర్మ జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధి శ్రీరామ మందిరంలో శ్రావణ పౌర్ణమి పురస్కరించుకొని శనివారం ఉపాకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ బంధువులు విశేష సంఖ్యలో బ్రాహ్మణ బంధువులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పంచగవ్యము స్వీకరించారు కాండ ఋషుల హోమము రుషితర్పణము తదితర వైదిక క్రతువులు నిర్వహించారు వైదిక క్రతులను అన్యారంభట్ల సాంబయ్య శర్మ సభాపతి తెగుళ్ల సూర్యనారాయణ శర్మ విషు శర్మ నిర్వహించారు కార్యక్రమం అనంతరం తీర్థ ప్రసాద వితరణ మహదాశీర్వచనం చేశారు నూతన వటువులకు మోంజి కార్యక్రమం చేపట్టారు ఈ క్రతువు ద్వారా బ్రహ్మచారిలో నిగ్రహ శక్తి పెంపొందుతుందని విశ్వాసం వేదమంత్రాల ఘోషతో శ్రీరామ మందిరం ఆవరణ అంతా మారుమోగింది.

# జగిత్యాల వార్త



## ఇందిరా భవన్‌లో ఘనంగా రక్షాబంధన్ సంబరాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాజీ కౌన్సిలర్స్ , మహిళలు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి శనివారం రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో రక్షబంధన్ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత పులి సునీత మరియు రాగుల జ్యోతి మరియు కాంగ్రెస్ నాయకులు పన్నీరు సతీష్ పులి శేఖర్ పెండం గంగాధర్ కుటుంబ సభ్యులు మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి కి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

## విగ్రహావిష్కరణకు ఆహ్వానించిన గౌడ సంఘం నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో గొల్లపల్లి రోడ్డులో 13 తేదీ బుధవారం నాడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన గౌడ సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సాయ గౌడ్ శేఖర్ గౌడ్, తిరుపతి గౌడ్ ముత్తయ్య గౌడ్ భూమా గౌడ్ లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభం

బీర్‌పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం గ్రామంలో ఇల్లు



లేని నిరుపేదలకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కృషితో సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని శుక్రవారం రోజున తాళ్ల ధర్మారం కాంగ్రెస్ నాయకులు ధర్మపురి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఏనుగు జోగి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు మల్లారెడ్డి లు కొబ్బరికాయ కొట్టి నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడానికి కృషి చేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులకు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలసదనంలో రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

### బాలికలు,శిశువులకు కొత్త దుస్తులు అందజేత

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ బాలసదనంలో నిర్వహించిన రాఖీ పౌర్ణమి వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. బాల సదనం బాలికలతో మమేకమై వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. బాలికలు కలెక్టర్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాలసదనంలోని 16 మంది బాలికలకు, శిశు గృహాలో పెరుగుతున్న 9 మంది శిశువులకు సుమారు 100 కొత్త దుస్తులు అందజేశారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్సులో కలెక్టర్ పమేలా సత్పతి సూచన మేరకు కుట్టు మిషన్ శిక్షణ పొందిన కొంత మంది బాలసదనం, శిశు గృహ పిల్లల నుండి కొలతలు తీసుకుని ఈ దుస్తులు కుట్టించి ఇచ్చారు. దుస్తులను రాఖీ పౌర్ణమి సందర్భంగా పిల్లలకు కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలసదనంలోని పిల్లలంతా ఒకరికొకరు స్నేహపూర్వకంగా ఉంటూ ఉన్నత విద్య అభ్యసించాలని అన్నారు. చదువుపై దృష్టి పెట్టి



భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. ఏమైనా అవసరాలు ఉంటే తనకు తెలియజేయాలని బాలికలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, డిసిపీఓ పర్వీన్, సూపరింటెండెంట్ సంతోషిని, శిశు గృహ మేనేజర్ తేజస్విని, ఉపాధ్యాయుడు మల్లయ్య పాల్గొన్నారు.

# పార్టీకి మూల స్తంభాలు యువజన నేతలు

- యువజన కాంగ్రెస్ 64 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీంద్ర చారి

మానకొండూర్, ప్రభాతవార్త:

పార్టీకి మూల స్తంభాలు యువజన నేతలు అని మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి అన్నారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రం లో మానకొండూరు మండల యువజన అధ్యక్షుడు కొండ్ర సురేష్, అసెంబ్లీ అధ్యక్షులు అట్లా అనిల్ ఆధ్వర్యంలో యువ జన కాంగ్రెస్ 64 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరించారు. స్వీట్లు పంపిణీ చేపట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షుడు రవీంద్ర చారి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ యువజన నేతలు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. పార్టీకి బలం అండ యువజన నేతలు అన్నారు. మార్కెట్ చేర్మెన్ మర్రి ఓదెలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఎండీ ఇర్ఫాన్, సాయిర్ దేవయ్య, మాతంగి సహదేవ్, నరేష్, అచ్యుత్ రామగిరి రాజు, అనిల్, సుమన్ ,మోదుంపల్లి వికాస్, అజర్ , వాసాల సాయి, చరణ్ , అరెల్లి సాయి, ఓదెలు, అశోక్ ,సునంద్, సంతోష్ ,నీలేష్, హరీష్, శేఖర్, యువ జన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:





వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో రక్షా బంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.రక్షాబంధన్ పర్వదిన వేడుకలు మండలంలో శనివారం ఘనంగా సాంప్రదాయ బద్దంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని అనాధి కాలం నుండి వస్తున్న ఆచార, సాంప్రదాయాలకు అనుగుణంగా వేడుకను జరుపుకున్నారు. అన్నా చెల్లెల్ల అనుబంధానికి ప్రతీకగా వేడుకలను ఉదయం నుండి చిన్నారులు, మహిళలు తమ సోదరులకు రాఖీలు కట్టి అనుబంధానికి చాటుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఉదయం నుండే మండలంలో రాఖీ పౌర్ణమి సందడిగా నెలకొంది.

# కుల మతాలకతీతంగా రక్షాబంధన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో కులమతాలకు అతీతంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించు టకున్నారు.శనివారం రాఖీ పర్వ దినాన్ని పురస్కరిం చుకొని పట్టణంలో గత 20 సంవత్స రాలుగా ఇద్దరు మహిళలు కరీంనగర్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ సమీయొద్ది న్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సమియుద్దీన్ గతి 20 సంవత్స రాలుగా కరీంనగర్ అర్బన్ బ్యాంకులో వివిధ హోదాలలో పనిచేస్తున్నాడు. వీరు ఈ రాఖీ పండుగ వేడుకల లో మతసామరస్యానికి ప్రతి కాగా నిలచరణీ పలువురు అభినందిస్తున్నారు

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

చందుర్తి ఆగస్టు 9 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో రక్షాబంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.అన్నదమ్ముల అక్కచెల్లెళ్ల అనురాగానికి ప్రతిక అయినా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు, అన్నదమ్ములకు అక్క చెల్లెలు రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటారు, అనంతరం స్వీట్లు తినిపిం చుకుని ఆనందోత్సవంగా గడిపారు, రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని మం డలంలో ఆలయాలు భక్తులతో కిటకిటలాడయి.

# కరీంనగర్ వార్త

## తిమ్మాపూర్ మండలంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



తోబుట్టువులకు పవిత్రమైన పండుగ రాఖీ పండుగ. ప్రతి కష్టంలో సోదరులు తోడుంటారనే విశ్వాసానికి గుర్తు.రాఖీ పండుగ. ఈ పండుగ ను శ్రావణ మాసంలో పౌర్ణమి రోజున జరుపుకుంటారు. తిమ్మాపూర్ మండలంలో ప్రజలు శనివారం రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సోదర,సోదరీమణుల మధ్య ఈ పండుగ గుర్తు చేస్తుంది.రాఖీ అంటే రక్షణ అని అర్థం.సోదరి తన సోదరుని మణికట్టుకు రాఖీ కట్టి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని, ఆయురారోగ్యాల కోసం ప్రార్థిస్తుంది.ఎల్లవేళలా అండగా,రక్షణ గా ఉండాలని ఆకాం క్షి స్తారు.సోదరుడు బదులుగా తన సోదరిణి జీవితాంతం కాపాడుతానని, బహుమతులు ఇస్తాడు.

## ఇంటింటికి సంజయ్ అన్న రాఖీ విజయవంతం

తిమ్మాపూర్,ప్రభాత వార్త :



గన్నేరువరం మండలంలోని అన్నిగ్రామాలలోని ప్రతి ఇంటికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆత్మీయ కానుకగా రాఖీలు మరియు మహాశక్తి దేవాలయంలోని అమ్మవార్ల సన్నిధిలో పూజింపబడిన పసుపు, కుంకుమ అందజేయటం పట్ల మహిళలు, ప్రజలు అందరూ కూడ చాలా సంతోషం వ్యక్తం చేసారని నిర్వాహకుడు మాన కొండూరు అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం అయిన సందర్బంగా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమంలో స్వచ్చందంగా పాలుపంచుకొన్న ప్రతి ఒక్కరికి, మీడియా మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి కి రాఖీ కట్టిన సోదరి సుజాత

మానకొండూరు, ప్రభాతవార్త:



మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు తన సోదరి సుజాత రాఖీ కట్టి తన ప్రేమను చాటుకున్నారు. శనివారం రాఖీ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లికి తన నివాసంలో వారి అక్కయ్య సుజాత రాఖీ కట్టింది. దీంతో ఎమ్మెల్యే తన అక్క కు పాదాభివందనాలు చేసి ఆమె ఆశీర్వాదం తీసుకున్నారు. తన సోదరి కీ నేనున్నానంటూ ఎమ్మెల్యే తన ప్రేమను చాటుకున్నారు.

# ప్రతి ఎకరానికి సాగు నీటిని అందిస్తాం

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**కట్టంగూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త,** ప్రతి ఎకరాకు సాగునీటిని అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. ఈమేరకు శనివారం మండలంలోని అయిటి పాముల



గ్రామంలోని చెరువు నుండి దిగువకు నీటిని విడుదల చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ఈ నీటి ద్వారా నియోజకవర్గంలోని కొంద కింది గూడెం, బండపాలెం, ఇనుపాముల, కేతేపల్లి, కొర్లపాహాడ్, నోముల, నకిరేకల్ లో ఉన్న చెరువులను నింపనున్నట్టు తెలిపారు. ప్రతి చెరువును నింపనున్న నేపథ్యంలో సంబంధిత రైతులు అధికారులకు సహకరించాలని సూచించారు. చెరువు లను నింపడం ద్వారా గ్రౌండ్ వాటర్ పెరగడం జరుగుతుందన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ నీళ్ల కనిపించిన గత పాలకులు ఇవి కాళేశ్వరం నీల్లే అని దబ్బా కొట్టుకునే వాళ్ళు అని, కాళేశ్వరం వారి హయంలోనే కట్టారు, వారి హయాంలోనే కూలిపోయిందని ఎమ్మెల్యే వీరేశం విమర్శించారు. కాళేశ్వరం ద్వారా ఎన్ని టిఎంసిల నీరు ఎత్తిన్నావు...ఎన్ని ఎకరాలకు నీళ్ళు ఇచ్చినావో తెలియజేయాలని సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ ను ప్రశ్నించారు. 2014 ముందే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కు క్లియరెన్స్ వచ్చిందని, దాన్ని అటు ఇటు మలిచి కాళేశ్వరం అన్నారన్నారు. గత పాలకులు పాలించిన 9 సంవత్సరాల్లో రాష్ట్రాన్ని అనేక విధ్వంసాలు చేసి., అప్పుల పాలు చేశారని, తప్పితే అభివృద్ధి జరగలేదన్నారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి, కట్టంగూరు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజవాడ సైదులు, ముత్యాల లింగయ్య, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.




## మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ పలువురికి పరామర్శ

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలంలో గూడూరు గ్రామానికి చెందిన జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండపాక మనీష్ సోదరుడైన కొండపాక మహేష్ గుండెపోటుతో అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని, ఉప్పల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మారేపల్లి సత్యపాల్ సోదరుడు మారేపల్లి జయంత్ అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని, కమలాపూర్ మండల కేంద్రంలో బ్రెయిన్ ట్యూమర్ తో మరణించిన పుల్ల రవీందర్ కుటుంబాన్ని, వంగపెల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు పోడేటి రాజు కుటుంబాలను శనివారం ఝాన్సీ రాణి రవీందర్ పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, మాజీ ఎంపిపి మాట్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గూడెపు మొగిలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాక చంద్రమౌళి, పుల్ల శోభన్, పుల్ల వినోద్, పుల్ల సునీల్, కొండపాక రాజు, వెంగళ శివానందం తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుంచే యువజన కాంగ్రెస్ ను పటిష్టం చేయాలి

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి**

**ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం**

**నల్గొండ. ప్రభాతవార్త. ఆగస్టు 09** బూత్ స్థాయి నుంచే యువజన కాంగ్రెస్ నుపటిష్టం చేయాలని మాజీ జెడ్పిటిసి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు.శనివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో గుమ్ముల మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డుతూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలంతా కాంగ్రెస్ పార్టీకి సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ లో క్రమ శిక్షణగా పనిచేస్తే వారికి మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. అదేవిధంగా పార్టీ పరంగా పదవులు వరిస్తాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులుగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ పునాది లాంటిదని తెలిపారు. యువజన కాంగ్రెస్ లో పనిచేసే కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. అప్పుడే నాయకులుగా




ఎదుగుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చిన విజయవంతం చేయడంలో యువజన కాంగ్రెస్ క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు.యువజన కాంగ్రెస్ నల్లగొండ నియోజక వర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జహంగీర్ బాబా, యువజన పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, నల్లగొండ మండల అధ్యక్షుడు కె.వి.ఆర్ సతీష్, కంచర్ల ఆనంద్ రెడ్డి, కొప్పు నవీన్ ,పాదం అనిల్,సిద్ధార్థ, రంజిత్, అజారుద్దీన్, సురేష్, జానకిరామ్, ముజ్జు, సయ్యద్ జానీ, మహమ్మద్ బిలాల్, దాసరి విజయ్, పరశురాం, అజ్జు, వసీం, వినయ్, హలీం ఖాన్ పాల్గొన్నారు

## కమలాపూర్ లో ఘనంగా జంజీరాల పున్నమి వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ లోని పద్మశాలి సంఘ భవనంలో పద్మశాలి కులస్తులు జంజీరాల పున్నమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మార్కండేయ దేవుని చిత్రపటానికి పూలు పోగు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి కులస్తులు జంజీరాలు ధరించి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం నైవేద్యాన్ని స్థానిక శివాలయం, హనుమాన్ ఆలయం, రామాలయాల్లో సమర్పించి ప్రత్యేక పూజలు చేపట్టారు.

**-- శ్రీరాములపల్లిలో...**

శ్రీరాములపల్లి గ్రామంలో పద్మశాలి కులస్తులు మరమ్మగాన్ని ప్రధాన రహదారి వెంట ఊరేగింపుగా తీసుకువచ్చి జంజీరాల పున్నమి వేడుకలను కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి కులస్తులు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుకొని రాఖీలు కట్టుకున్నారు. " జై మార్కండేయ, జై పద్మశాలి " నినాదాలతో పద్మశాలి కులస్తులు హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ పద్మశాలి పట్టణ కమిటి అధ్యక్షులు బైరి దశరథం, ప్రధాన కార్యదర్శి పులికంటి రాజేందర్, జిల్లా నాయకుడు తుమ్మ శోభన్ బాబు, దాసి శంకరయ్య, మార్గం బిక్షపతి, నాసాని రాజు, కనుకుట్ల ఆంజనేయులు, పులికంటి ప్రభాకర్, కూచన దుర్గాప్రసాద్, తవుటం సుధాకర్, మెందు అశోక్, చీరాల వెంకటరాజం, ఆడెపు సాంబయ్య, బైరి శివానందం, మెందు శ్రీనివాస్, పేరాల నరసింహస్వామి, చేరాల కిషన్, వెంకటేశ్వర్లు, మెందు నరసింహస్వామి, విజయ్, వెన్నం రాజు, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**కట్టంగూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త,**



దైవచింతన, ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఈదులూరులో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠ్ల మహేశ్వర స్వామి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని, కంఠ్ల మహేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ మంతా సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరపున గౌడ సంఘం అధ్యక్షులు గుడుగుంట్ల వెంకన్న గౌడ్ ఎమ్మెల్యే వీరేశాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, ఈదులూరు మాజీ సర్పంచ్ అయితగోని నారాయణ, పిఏసిఎస్ మాజీ చైర్మన్ చెవుగోని సాయిలు గౌడ్, చెవుగోని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చింత వెంకట నర్సు, తవిటి నాగార్జున, పనస యాదయ్య, దేశిని రామకృష్ణ, దండెంపల్లి సత్తయ్య, దండెంపల్లి కృష్ణయ్య, గుడుగుంట్ల రామస్వామి గౌడ్, గాజుల శ్రీనివాస్ గౌడ్, గుడుగుంట్ల నగేష్, వెంకటయ్య, సైదులు, పోలగోని బిక్షం, గుడుగుంట్ల బుచ్చిరాములు, పెద్ద ఎత్తున గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# డిండిలో ఘనంగా రాఖీపౌర్ణమి వేడుకలు

**డిండి, ఆగస్టు 9, ప్రభాతవార్త,**

డిండి మండల కేంద్రంలో గల శ్రీ భక్త మార్కండేయ దేవాలయం వద్ద ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞోప వీతరణం, నూలు పూర్ణిమ గాయత్రీ ధారణ చేసుకున్నారు. ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమ అనంతరం పున్న మార్కండేయ, పున్న శ్రీను, పున్న రమేష్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు శ్రీనివాసశర్మ, గంజి బాలయ్య, గుజ్జరి సత్తయ్య, గుర్రం రాములు, పున్న లింగమయ్య, మునగపాటి శ్రీను, రచ్చ ఈశ్వరయ్య, కర్నాటి శీను,పొట్టబత్తిని దుర్గా ప్రసాద్, డాక్టర్ మధు, కర్నాటి మార్కండేయ, మాకం సైదులు, పులిజాల రమేష్, గుజ్జరి గణేష్, కర్నాటి, కేశవులు, చిలుకూరి బిక్షపతి,బింగి ఆనంద్,గుర్రం రమేష్, పులిజాల శేఖర్, గుర్రం సురేష్, పున్న దినేష్, గుజ్జరి అనిల్, కర్నాటి లవణ్, కర్నాటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి కార్యకర్తలకు రాఖీ కట్టిన రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని రామగుండంలోని బిజెపి కార్యకర్తలకు పార్టీ రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి శనివారం రాఖీ కట్టారు. కార్యకర్తలకు స్వీట్లు తినిపించి రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి మన భారతీయ సంప్రదాయాలకు గుర్తుగా నిలిచే పండుగ అన్నారు. సోదరి తన సోదరుని కాపాడాలని రాఖీ కడుతుందని తెలిపారు. అలాగే సమాజంలో మహిళల భద్రత కోసం ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ పండుగ కుటుంబ సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా, మన భారతీయ సంస్కృతి మహిమను చూపించే పర్వదినమని పేర్కొన్నారు. అన్నా తమ్ముల మధ్య ప్రేమ, గౌరవం, బాధ్యతలు వంటి మౌలిక విలువలను నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు. ఈ రాఖీ పర్వదినం సందర్భాన్ని బిజెపి కార్యకర్తలతో ఆనందోత్సాహాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి



రంజిత్ కుమార్, పల్లె వంశీ ,మామిడి మణికంఠ, బులియన్ ప్రణయ్ కుమార్, సాగర్ల తేజ, పూసల మహేష్, బంగారు అఖిల్, క్రాంతి కుమార్, మామిడి విష్ణు, దాసరి మనీష్, తరుణ్, రాము, సాయి, జక్కన బాలు, సిలారపు కళ్యాణ్, రాజు తదితరులున్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ అనుబంధ యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు కౌటం సతీష్ ఆధ్వర్యంలో గోదావరిఖని రీగల్ సెంటర్ వద్ద ఈ వేడుకలు చేపట్టారు. సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి హాజరై యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కాల్వ లింగస్వామి, ముస్తాఫా మాట్లాడుతూ రాజకీయాల్లో, సమాజంలో మార్పు రావాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. సమాజం పట్ల బాధ్యతతో యువత దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, పెద్దెల్లి ప్రకాష్, చుక్కల శ్రీనివాస్, బెంద్రం రాజిరెడ్డి, దూళికట్ట సతీష్, కుడిదుల శివ, బాబుమియా, సింహాచలం, దాసరి విజయ్, నజీముద్దీన్, బూర్ల శ్రీనివాస్, పంజా శీను, ఆడేపు దశరథం, సది, భాస్కర్, అల్లి శంకర్, తౌటం శాంత, దొంతుల కిరణ్, చొప్పరి శ్రీనివాస్, గంగ మల్లేష్, కన్నాల హరీష్, శివాజీ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ల్యాబ్ టెక్నిషియన్స్‌కు కనీస వేతనాలు అమలు చేయాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖనిలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో పని చేసే ల్యాబ్ టెక్నిషియన్లకు కనీస వేతనాలు అమలు చేయాలని రామగుండం మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్స్ అసోసియేషన్ అధ్యక్షులు గట్ల కుమార్ విజ్ఞప్తి చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ క్యాస శ్రీనివాస్‌కు శనివారం వినతి అందజేశారు. ఎంఎల్‌టి, డిఎంఎల్‌టి పూర్తి చేసి ల్యాబ్ టెక్నిషియన్స్ విధులు నిర్వహిస్తున్నామని, దాదాను అన్ని ఆసుపత్రుల్లో తమకు అతి తక్కువగా వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. రూ.7 నుంచి 10వేల వరకు మాత్రమే చెల్లిస్తుండటంతో కుటుంబాలను పోషించుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.15వేల వరకు జీతాలు ఇప్పించే విధంగా సహకరించాలని కోరారు. అదేవిధంగా సీనియారిటీని బట్టి వేతనాలు సవరించాలని, ఓపి ఉచితంగా, ఐపి, ల్యాబ్ టెస్ట్‌లకు 50శాతం రాయితీ ఇప్పించే విధంగా కృషి చేయాలని కోరారు.

# రైతుభీమా పథకానికి ధరఖాస్తుల ఆహ్వానం

## -మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి

**మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు 9,ప్రభాతవార్త:**

రైతుభీమా పథకం 2025-26సంవత్సరానికి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మహబూబాబాద్ మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి శనివారం తెలిపారు. వారు మాట్లాడుతూ భూభారతి పోర్టల్ ద్వారా కొత్తగా పట్టాపాస్ బుక్ వచ్చిన వారు 5జూన్ 2025వరకు రెవెన్యూ పట్టా, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా వచ్చిన రైతులు మాత్రమే రైతుభీమా కోసం ఈ నెల 13లోపు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో ధరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ధరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. రైతుభీమాలో నామిని పేరు, ఫోన్ నెంబర్ మార్పు చేసుకోవడానికి ఈ నెల 12వరకు మాత్రమే అవకాశం ఉందన్నారు. 18నుండి 59సంవత్సరాల వరకు మాత్రమే అర్హులన్నారు.

# ఘనంగా యజ్ఞోప వీతధారణ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



యైటింక్లయిన్‌కాలనీలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా యజ్ఞోప వీతధారణ (జంజీరాల) కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. నూలు కార్తీక పౌర్ణమి సందర్భంగా స్థానిక హనుమాన్ దేవాలయంలో వేద పండితులతో సామూహికంగా యజ్ఞోప వీతధారణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం పట్టణ అధ్యక్షులు దేవనపల్లి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మ శ్రీనివాస్, వ్యవస్థాపక అధ్యక్షులు బండారి రాయమల్లు, గౌరవ అధ్యక్షులు గుండేటి ప్రభాకర్, నాయకులు దుబ్బ కుమారస్వామి, కూరపాటి ఓదెలు, కైబెరి రాజేశం, దిడ్డి లక్ష్మణమూర్తి, మంతు బిక్షపతి, శ్రీరాముల సత్యనారాయణ, మెరుగు రాజేశం, రవి, కైటెలర్ సత్యం, కైబెరి శ్రీనివాస్, బూర్ల ప్రభాకర్, సాంబారి విట్టల్, చంద్రయ్య, రామ్మోహన్, కులబాంధవులు పాల్గొన్నారు.

# కోలేటి దామోదర్‌కు రాఖీ కట్టిన మనువరాలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ కైచెర్మన్ కోలేటి దామోదర్ రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమెరికా నుంచి వచ్చిన ఆయన మనువరాలు భువి తన తాతకు రాఖీ కట్టారు. విదేశాల్లో ఉన్న మనవరాలు స్వయంగా వచ్చి రాఖీ కట్టడంతో కోలేటి దామోదర్ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల మధ్య ఈ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

# పెద్దపల్లి వార్త

## పాలకుల ద్వంద్వ నీతిని ప్రశ్నిద్దాం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**




ఒకవైపు ఆదివాసీ దినం జరుపుతూ మరోవైపు ఆదివాసీలను హననం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలకుల ద్వంద్వ నీతిని ప్రశ్నిద్దామని సిపిఐఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ పిలుపునిచ్చారు. ఎన్టీపీసీలోని సిపిఐఎంఎల్ ప్రజా పంథా కార్యాలయంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ అనే రాజకీయ సాంస్కృతిక సైనిక వ్యూహం నేడు మధ్య భారతంలో కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో అప్రతిహతంగా కొనసాగుతూ ఆదివాసీలను వారి ప్రాంతాలను అల్లకల్లోలం సృష్టిస్తున్నారన్నారు. రాజ్యాంగం చట్టాలను తుంగలో తొక్కుతూ ఒకవైపు ఆదివాసీ దినం వేడుకలు జరుపుతూ మరోవైపు ఆదివాసీల హననానికి, వారి ప్రాంతాల విధ్వంసానికి పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర పాలకుల ధ్వంద నీతినిఎండ కడుతూ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు గొల్లపల్లి చంద్రయ్య, మార్త రాములు, ఆడేపు శంకర్, గుడూరి వైకుంఠం, కలవల రాయమల్లు, నరసయ్య, రాజయ్య, సురేష్, నాని తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ 1లో వృక్షాబంధన్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 1లో వృక్షాబంధన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. జిఎం కార్యాలయ ఆవరణలోని వేప చెట్టుకున్న ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ రాఖీ కట్టారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ రక్షాబంధన్ అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. మానవ మనుగడకు ప్రాణ వాయువు అందిస్తున్న చెట్లను కూడా ప్రతి ఒక్కరూ తమ తోబుట్టువులతో సమానంగా భావించాలని, భూమిపై ఉన్నటు వంటి కార్బన్ కైడె అక్సిడ్‌ను పీల్చుకొని స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందిస్తున్న చెట్లు మన తోబుట్టువులతో సమానమని అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా రాఖీలతో సమానంగా చెట్లను నాటి పర్యావరణాన్ని మన ప్రకృతిని కాపాడాలని సూచించారు. రక్షా బంధన్‌ను స్ఫూర్తిగా తీసుకొని వృక్షాబంధన్‌ను నిర్వహించినట్లు, ప్రతి ఒక్క కుటుంబం కుడా మన స్వంత ఫ్యామిలీ వలే ప్రకృతితో కుడా మమేకం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఆంజనేయ ప్రసాద్, డిజిఎం ఫారెస్ట్ బానోతు కర్ణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు ఆంజనేయులు, వీరారెడ్డి, వేణు, శ్రావణ్ కుమార్, ఫిరోజ్ ఖాన్, మురళీ, మదర్ హ్యూమన్ యూత్ సొసైటీ పిట్టల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల లో ఘనంగా జంధ్యాల పౌర్ణమి వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర భక్త మార్కండేయ ఆలయంలో జంధ్యాల పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక పద్మశాలి సంఘం కు చెందిన పలువురు పౌర్ణమి పురస్కరించుకొని 108 పర్యాయాలు గాయత్రి మంత్రాన్ని పఠించి జంధ్యా ధారణ చేశారు,ఆలయ అర్చకులు కృష్ణ కాంత్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర పద్మావతి అలివేలుమంగ, భక్త మార్కండేయ, ఆంజనేయస్వామి మూల విరాట్ లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు, అంతేకాకుండా స్వామి వారల సన్నిధిలో పలువురు చేనేత కార్మికులు మొగ్గం నేసి వస్త్రాన్ని తయారుచేసి పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్, మాజీ ఎంపీపీ రాజలింగం పద్మశాలి సంఘం నాయకులు వేముల సంతోష్ తాటిపాముల రాజేందర్, దూస నాగభూషణం, కటకం శ్రీనివాస్, గుండేటి మోహన్, దూస దేవరాజం, భోగ రాధా కిషన్, బేతిరామాంజనేయులు ,గాలి ఆంజనేయులు పాల్గొన్నారు,

## యువత సామాజిక సేవలో పాల్గొని దేశ అభివృద్ధికి పాటుపడాలి

మల్యాల, ప్రభాతవార్త



దేశ సమగ్ర అభివృద్ధికి యువత పాటుపడాలని, ఇందుకోసం సామాజిక కార్యక్రమాల్లో యువత పాల్గొని ముందుండి ఆదర్శంగా నిలవాలని మల్యాల మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి అన్నారు, శనివారం మల్యాల మండల కేంద్రంలోని సోనియమ్మ గుడి వద్ద జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసి కేకును కత్తిరించి అనంతరం మొక్కలు నాటారు, కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి నాగులపేట సంజీవ్ మేక లక్ష్మణ్ , లక్ష్మణచారి ,ఇమామ్, శ్రీ కోటి శ్రీకాంత్ వినయ్ నల్లపు మల్లేశం, వినయ్, దిండు ప్రవీణ్, దారం భగత్, చైతన్య ,హరీష్ ,కిషన్ రెడ్డి ,శ్రీనివాస్, శంషుద్దీన్, మారుతి, సల్మాన్ పాల్గొన్నారు,

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలం లంబాడి పల్లి గ్రామంలోని శ్రీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ శనివారం రోజు శ్రీ స్వామివారి నక్షత్రం సందర్భంగా శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా చుట్టుపక్కల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా శ్రీ స్వామివారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఇదిలా ఉండగా ప్రతినెలా శ్రావణ నక్షత్రం రోజున శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు మారాటి సత్తయ్య తెలిపారు, కార్యక్రమంలో అర్చకులు వికాస్ శుక్ల విజయ్ సముద్రాల పాల్గొన్నారు,



## కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం శనివారం పౌర్ణమి సందర్భంగా సందడిగా మారింది, వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, శనివారం పౌర్ణమి రోజు కావడం తో పలువురు భక్తులు కొండ చుట్టూ గిరి ప్రదక్షిణలు కూడా నిర్వహించారు, పలు ప్రాంతాల నుండి భక్తులు కొండ పైన అంజన్న ఆలయా నికి తరలిరావడంతో ఆలయ సూపరిండెంట్ సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్ ఆధ్వర్యంలో భక్తులకు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు,

## బలపడుతున్న బంధాలకు సాక్షం రాఖీ పండగ వేడుకలు

- పరిమళించిన అన్నా చెల్లెళ్ల అనుబంధం
- ఆడబిడ్డల రాకతో ప్రతీ ఇంటా వెల్లివిరిసిన ఆనందం
- ముత్తారంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**ముత్తారం, ఆగస్టు 09, ప్రభాతవార్త.** బలపడుతున్న బంధాలకు సాక్షంగా ముత్తారం మండలంలో రాఖీ పండగ వేడుకలు జరిగాయి. రక్షా బంధన్‌ను పురస్క రించుకొని అన్నా చెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ల అనుబంధం పరిమళించింది. ఆడ బిడ్డల రాకతో ప్రతీ ఇంటా రాఖీ పౌర్ణమి రోజున ఆనందం వెల్లివిరిసింది. శశిదేవి, ఇంద్రుడు నుంచి ద్రౌపది, శ్రీకృష్ణుడి వరకు దేవదేవతలు సైతం అన్నాచెల్లెళ్ల అక్కా తమ్ముళ్ల ఆప్యాయతను చాటుకున్న వారే. ఎంత దూరన ఉన్న రాఖీ పండగ వచ్చిందంటే తమ అన్నాదమ్ముళ్ల వద్దకు అక్కా చెల్లెళ్లు వచ్చి రాఖీ కట్టే సందర్భమే రక్షాబంధన్ పండుగ. బల పడుతున్న బంధాలకు సాక్షంగా రాఖీ పండగ నిలుస్తుందని పురాణాలు చెబుతున్నాయి. అక్క చెల్లెలు అన్నదమ్ముల ఇండ్లకు శనివారం చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్క చెల్లెల్లు అన్నదమ్ములకు రాఖీలు కట్టి, హారతి ఇచ్చి స్వీట్లు పంచారు. నీవు నాకు రక్ష... నేను నీకు రక్ష... మనమందరం దేశానికి రక్షణగా నిలవాలన్నారు.

## ఉద్యమాల్లో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొనాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసం



**నల్గొండ రూరల్ ఆగస్టు 09, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ నిర్మించే ఉద్యమాల్లో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొనాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం పిలుపునిచ్చారు. శనివారం నల్గొండ పట్టణంలోని మూడో వార్డు శేషమ్మ గూడెం పరిధిలోని ఎస్టీ కాలనీలో సిపిఎం శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో పేదలు, కార్మికుల పక్షాన సిపిఎం సమరశీల పోరాటాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, గ్రామ శాఖ కార్యదర్శి రుద్రాక్షి రామచంద్రయ్య, గ్రామ శాఖ సభ్యులు నకిరేకంటి జానయ్య, నకిరేకంటి సైదులు, రుద్రాక్షి జ్యోతిబసు, నకిరేకంటి సత్తయ్య, బూర సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.




## నేడు రెండు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేత

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం పోతారం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో నూతన విద్యుత్ లైన్ పనుల మరమ్మత్తు చేపడుతున్నందున ఈనెల 10 ఆదివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు, దీనివలన విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని పోతారం, రాజారాం గ్రామాలకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నందున వినియోగ దారులు సహకరించాలని రామన్నపేట విద్యుత్ ఏఈ అకునూరి శ్రీనివాస్ కోరారు,

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

గంగాధర,ప్రభాత వార్త:



గంగాధర మండలం మధుర నగర్ లో ఓ ఇంట్లో ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందాడు. వివరాలలోకి వెళితే కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన అల్లకుంట గంగారాం వయసు 70 సంవత్సరాలు. ప్రస్తుతం మధుర నగర్ లో అతని పెద్ద కొడుకుతో నివాసం ఉంటున్నారు.గత 5 సంవత్సరాల నుండి అతని కుటుంబ సభ్యులు అయినా భార్య, కూతురు, కొడుకు వరుసగా ముగ్గురు చనిపోవడం వల్ల బాధ తట్టుకోలేక మద్యానికి బానిసై ఒంటరితనంతో బాధపడేవాడు. ఒంటరితనం భరించలేక నిన్న ఇంట్లో నుండి వెళ్ళాడు కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికిన ఆచూకీ దొరకలేదు. శనివారం ఉదయం అతని పెద్ద కొడుకు శ్రీనివాస్ ఇంటి షటర్లు తెరిచి చూసేసరికి ఇంట్లోనే వెంటిలేటర్ కి ఉరి పెట్టుకొని మరణించాడు. అతని కొడుకు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బి. వంశీకృష్ణ తెలిపారు.

## పల్లెల్లో లో డ్రైనేజీ అస్తవ్యస్తం రోడ్డు కిరువైపులా పేరుకుపోయిన చెట్లు చెత్తా చెదారం



**మంథని రూరల్ ప్రభాతవార్త** మంథని మండలంలోని వివిధ గ్రామాల్లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై యాకయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా సమస్యల సర్వేలో భాగంగా సిపిఎం పార్టీ బృందం మంథని మండలంలోని పలు గ్రామాల్లో సర్వే నిర్వహించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది గ్రామాల్లో పారిశుధ్యం పట్ల గ్రామ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు సరిగా పనిచేయడం లేదని జిల్లా కలెక్టర్ పారిశుద్ధం పనుల్లో నిర్లక్ష్యం వహించవద్దని తెలిపిన గ్రామపంచాయతీ అధికారులతో పాటు మండలాధి కారులు కూడా గ్రామాల్లో పారిశుద్ధం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు మండిపడ్డారు మురికి కాలువల్లో నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుందని రోడ్డు కిరువైపులా చెత్తాచెదారం పేరుకు పోయిందని వీధిలైట్లు కూడా అక్కడక్కడ సరిగా వెలగడం లేదని తాగునీటి ట్యాంకులో బ్లీచింగ్ పౌడర్ కలపడం లేదని ప్రజలు తమ సమస్యలను సిపిఎం పార్టీ బృందానికి తెలియజేయడం జరిగింది అధికారులకు గ్రామాల్లోని సమస్యలను తెలియజేసి మండల, జిల్లాస్థాయి అధికారులు గ్రామాలను పర్యటించి సమస్యలను పరిష్కరించేలా చేస్తామని సిపిఎం పార్టీ బృందం ప్రజలకు తెలియజేయడం జరిగింది సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తో పాటు సిపిఎం పార్టీ నాయకులు బూడిద గణేష్, గొరెంకల సురేష్ ,మంథని లింగయ్య, తదితరులు సిపిఎం పార్టీ సర్వేలో పాల్గొన్నారు

# రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం మానుకోవాలి

**-కాంగ్రెస్ నాయకుల మీడియా సమావేశం**
**-రుద్రంగి మండల కేంద్రంలో**
**యూరియా కొరత లేదు**

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రంలోనికొందరు రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తున్నారని. రుద్రంగి మండల కేంద్రంలో రైతులకు ఎలాంటి యూరియా కొరతా లేదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం రుద్రంగి మండల కేంద్రంలో రుద్రంగి గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ శుక్రవారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న క్రమంలో ఒక విలేకర్ వచ్చి లైన్లో నిలుచున్న రైతులతో మాట్లాడుతూ మీకు యూరియా త్వరగా రావాలని ప్రభుత్వం సరిపడా యూరియాను సరఫరా చేయడం లేదని ప్రభుత్వాన్ని బదనం చేసే విధంగా రైతులకు మాయమాటలు చెప్పి మాట్లాడించుకొని ఆ వీడియోలను సోషల్ మీడియాలో, వివిధ న్యూస్ ఛానల్ లో ప్రచురించి అట్టి వార్తలను పబ్లిష్ చేశారని అన్నారు. విలేకరి రైతులతో అలా మాట్లాడించడం సభ బేనా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకులు కావాలని కుట్రలు కుతంత్రాలు చేస్తూ ఇలా ప్రభుత్వాన్ని ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను బదనానం చేసి ప్రయత్నం చేస్తున్నారని ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అసమర్థత కారణంగా రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరిగా రావడం లేదని మీకు చిత్తశుద్ధి ఉంటే రైతుల కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రాష్ట్రానికి రావలసిన యూరియా వాటాను తీసుకురావాల్సిందిగా తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాత్రనక పగలనక మున్నటికి మొన్న ఢిల్లీలో ఉన్న కూడా రైతుల పట్ల ఉన్న అంకితభావంతో నియోజకవర్గంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని ప్రత్యేక చొరవ తీసుకొని ఎప్పటికప్పుడు యూరియా సరఫరా విషయమై అధికారులతో జిల్లా కలెక్టర్లతో సంప్రదింపులు చేస్తున్నారని అందులో భాగంగా శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని ఆపరలె పార్కులో యూరియా స్టోరేజీ చేయడం జరిగిందని రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ, ఒకే రోజు 9 లక్షల మంది రైతుల ఖాతాల్లో 21 లక్షలకు పైగా రైతు భరోసా, రైతులకు మేలైన వంగడాలు అందించే విధంగా ప్రతి మండల కేంద్రంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు వంటి అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. అలాంటి నాయకుడిని ప్రజా ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రక్రియను మానుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగా నరసయ్య, తర్రె మనోహర్, పల్లి గంగాధర్, మాడిశెట్టి అభిలాష్, గండి నారాయణ, ఇప్ప మహేష్, శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు


వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలో రక్షాబంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సోదర సోదరీమణుల మధ్య ప్రేమ ఆప్యాయకులకు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను నియోజక వర్గంలోని ప్రజలంతా ఆనందోత్స హాల మధ్య వైభవంగా జరుపు కున్నారు. ప్రతి ఇంట్లో సోదరీ మణులు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆప్యాయతను చాటారు. యువతులు మహిళల సందడితో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ సోదరితో రాఖీ కట్టించుకున్నారు. రాఖీ పండుగ సందర్భంగా పట్టణం, బస్టాండ్, షాపింగ్ ఏరియాలు మహిళలతో కిటకిటలాడాయి.

## కొనరావుపేట లో రక్షాబంధన్ వేడుకలు

ప్రభాతవార్త కొనరావుపేట:



కొనరావుపేట మండలంలో రక్షాబంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి, అన్నదమ్ముల అక్కచెల్లెళ్లఅనురాగానికి ప్రతిక అయినా రక్షాబంధన్ వేడుకలుఘనంగాజరుపుకున్నారు, అన్నదమ్ములకు అక్క చెల్లెలు రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటుకున్నారు దూర ప్రాంతం నుండి సోదరీమణులు సోదరులకు రాఖీలు కట్టేందుకు వచ్చి రాఖీలు కట్టారు అనంతరం స్వీట్లు తింటూ ఆనందోత్సవంగా కుటుంబీకులతో రాఖీ పండుగను మండల లోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.

### పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంజాల పౌర్ణమి పండుగ

*నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త*

పట్టణంలోని పద్మశాలి భవన్‌లో రాఖీపౌర్ణమిని పురస్కరించుకొని శనివారం పట్టణ కమిటీ అధ్యక్షులు జాజుల సాంబయ్య, బాల్నె జగన్‌ల ఆధ్వర్యంలో జంజాల పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పద్మశాలి గార్డెన్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మీరాజం

వేములవాడ, ప్రభాతవార్త.



రక్షాబంధన్ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వేములవాడ టౌన్ సెస్ డైరెక్టర్ నామా ఉమా లక్ష్మీరాజం శనివారం రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ సోదర సోదరీ బంధం పవిత్రమైందని, రాఖీ పండగ ఆ అనుబంధానికి ప్రతీకని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సోదరీమణుల రక్షణ, గౌరవం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. అనంరం సాంప్రదాయ పద్ధతిలో తిలకములు పెట్టి, స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సెస్ సిబ్బంది, స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ఋగ్వేద, యజుర్వేద యజ్ఞోపవీత ఉపాకర్మ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో శనివారం ఋగ్వేద, యజుర్వేద యజ్ఞోపవీత ఉపాకర్మ జరిగింది. శ్రావణ మాసం శుద్ధ పౌర్ణమి శ్రవణా నక్షత్రం సందర్భంగా ఆలయంలో బ్రాహ్మణులు హోమాది కార్యక్రమాలు చేశారు. అనంతరం బ్రాహ్మణులు వేద మంత్రాల మధ్య యజ్ఞోపవీఆలు వేసుకున్నారు. శ్రవణా నక్షత్రం రోజున ఋగ్వేద, యజుర్వేద యజ్ఞోపవీత దారణ చేసుకోవడం ద్వారా శ్రావణ పౌర్ణమి రోజు యజుర్వేద ఉపాకర్మ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, స్థానాచార్యులు, అర్చకులు, ఋగ్వేద బ్రాహ్మణోత్తములున్నారు.

# వేములవాడ వార్త

## చెట్టుకు రాఖీ కట్టిన చిన్నారి బ్లేస్సి

ప్రభాత వార్త కోనరావుపేట:



ప్రకృతి ప్రేమికుడు దొబ్బల ప్రకాష్ కూతురు బ్లేస్సి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ప్రకృతిని ప్రేమిస్తూ మొక్కలు నాటుతూ రాఖీ పౌర్ణమి సందర్భంగా మొక్కలకు రాఖీ కట్టి ప్రకృతి ప్రేమికురాలుగా తన ఆత్మీయతను చాటుకుంది. కాగా రాఖీ పౌర్ణమి సందర్భంగా కోనరావుపేట మండల కేంద్రంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లెల అక్క తమ్ముళ్ల ఆత్మీయతను చాటి చెప్పే రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిలపించుకున్నారు అక్క చెల్లెలు అన్న తమ్ముళ్లకు రాఖీ కట్టి తన ఆత్మీయతను చాటుకున్నారు. మొక్కలు పెరిగి వృక్షాలుగా ఏర్పడి ప్రకృతితో వర్షాలు సమృద్ధిగా పడతాయని మొక్కలను సంరక్షి ంచే బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు.

## ఘనంగా నూలుపోగు దినోత్సవం

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంతో పాటు నిమ్మ పెల్లి గ్రామాలలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ స్వామిని శావ ఊరేగించారు. నులిపోగు పౌర్ణమి సందర్భంగా స్వామివారి పల్లకి సేవ గ్రామంలోని పూరి వీధుల గుండా మహిళలు మంగళహారతులతో భక్తి శ్రద్ధలతో స్వామివారిని ఊరేగించారు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## మిస్సింగ్ మహిళ ఆచూకీ లభ్యం

**-కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు**

ప్రభాతవార్త కొనరావుపేట:

మిస్సింగ్ అయిన మహిళ ఆచూకీ లభ్యం కావడంతో కోనరావుపేటఏ ఎస్ ఐ తిరుమల్ ఆ మహిళను కుటుంబ సభ్యులకు శనివారం అప్పగించారు. ఏ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన పులి లక్షి ్మ ఈనెల 7న ఇంటి నుంచి వెళ్లిపోవడంతో కొడుకు పులి ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుప్రారంభించమన్నారు.. కాగా శనివారం కనగర్తి మల్కాపేట గ్రామాల రోడ్డు చెట్లపొదల్లో మతిస్థిమితం లేకుండా పడిపోయి ఉండగా గుర్తించి ఆ మహిళను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఏఎస్ఐ తిరుమల్ తెలిపారు

## హాకి క్రీడాకారున్ని అభినందించిన ఎమ్మెల్సీ

*మహబూబాబాద్ టౌన్,ఆగస్టు9,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ నెలలో జరిగిన జూనియర్ హాకీ క్రీడాపోటీల్లో మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 8వ వార్డు సాంక్రియతండాకు చెందిన ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థి భూక్య భరత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైయ్యాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు భరత్‌ను ఇంటికి పిలిపించుకొని అభినందించారు.

# 40శాతం వాటా జాప్యం లేకుండా చెల్లించాలి

### సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి గడిరచిన వాస్తవ లాభాలను ప్రకటించి, 40శాతం వాటా కార్మికులకు జాప్యం లేకుండా చెల్లించాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ గనిపై సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన ఆర్థిక సంవత్సరం 202324 70.12 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేస్తే 37వేల కోట్ల బిజినెస్ జరిగిందని, రూ.2222 కోట్ల లాభాలు వచ్చాయని, దానిలో 33శాతం అంటే 796.18 కోట్ల రూపాయలను గత సంవత్సరం చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం కార్మికులు కష్టపడి రికార్డు స్థాయిలో 70.12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించారని, రూ.40వేల కోట్ల వ్యాపారం జరిగిందని, గత సంవత్సరం పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రికార్డ్ స్థాయిలో ఉత్పత్తి సాధించిన కార్మికుల కోసం ఈ సారి లాభాల వాటా 40శాతం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు కర్రావుల మహేష్, సాయవేణి సతీష్, తాట్ల లక్ష్మయ్య, సంగాని సాంబయ్య, చీకట్ల మల్లేశం, కుమ్మరి నగేష్, ఆరెల్లి శ్రీకాంత్, చల్ల వేణు తదితరులున్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలో రక్షాబంధన్ వేడుకలు శని వారం ఘనంగా జరిగాయి. అక్కా చెల్లెళ్లు శనివారం ఉదయాన్నే వారి వారి ఊర్ల, ప్రాంతాల నుంచి అన్నదమ్ముల ఇంటికి బయలు దేరారు. దీంతో గోదావరిఖని బస్టాండ్, రామ గుండం రైల్వే స్టేషన్ కిక్కిరి సిపోయింది. రక్షా బంధన్ సందర్భంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని వ్యాపార కేంద్రాల్లో రెండు మూడు రోజుల ముందు నుంచే రాఖీల కొనుగోల్లు జోరుగా సాగాయి. అక్కా చెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీలు కట్టి హారతి ఇచ్చారు. అక్కల వద్ద తమ్ముళ్లు, అన్నల వద్ద చెల్లెళ్లు ఆశీర్వాదం తీసుకున్నారు. నాకు నువ్వు రక్ష... నేను నీకు రక్ష... మనం దేశానికి రక్షని నినాదించుకుంటూ పండగ సంబురాలు జరుపుకున్నారు. రక్షాబంధన్ వేడుకలను ప్రతీ ఇంటిలో ఆనంద సంబురాల మధ్య జరుపుకున్నారు.

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



గోదావరిఖని, 8వ కాలనీలో పోచమ్మ తల్లి స్థిర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం శనివారం జరిగింది. బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, కాలనీ ప్రజలు, ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ పోచమ్మ తల్లి మన రాష్ట్రంలో ప్రజల ఆస్తిక విశ్వాసానికి ప్రతీక అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల ఐక్యతకు, సాంస్కృతిక విలువలకు ఊతమిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల శశి, ఊరగొండ అపర్ణ, బిజెపి సీనియర్ నాయకులు ముకిరి రాజు, మహిళా మోర్చా నాయకురాలు మీనుగు మనోహర, ఆకుల కుమార్ గౌడ్, లింగం నాయక్, అయిలవేని అనిల్ కుమార్, పాషా, దూడపాక కుమార్, జంజర్ల శ్రీనివాస్, కండె సాగర్, నాగేందర్, అంకం కుమార్, మండ సాయి ప్రణీత్, ఆలయ కమిటీ సభ్యులు ఆబాల మొగిలి, జంగిలి లక్ష్మయ్య, గరిమిల్ల రవీందర్ రెడ్డి, పుష్పలత, భాస్కర్ శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముత్తారం, ఆగస్టు 09, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత రాజకీయాల్లో రాణించడం కోసం కాంగ్రెస్ పార్టీ అనుబంధంగా యువజన కాంగ్రెస్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. యువత సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ సహకారంతో యువజన కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సాయి గౌడ్, వినీత్, నవీన్, రాజ్‌కుమార్, కిరణ్, ప్రశాంత్, సూర్య, అజయ్, వినయ్, ప్రవీణ్, భరత్ తదితరులున్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబుకు రాఖీ కట్టిన అడవీ శ్రీరాంపూర్ మాజీ ఎంపిటిసి

ముత్తారం, ఆగస్టు 09, ప్రభాతవార్త.



రక్షాబంధన్‌ను పురస్కరించిన రాష్ట్ర ఐటి, పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ మాజీ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ శుక్రవారం కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

## సోదరభావానికి ప్రతీక రాఖీ

ఖానాపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త

అన్న చెల్లెల్ల, అక్కా తమ్ముళ్ల సోదరభావానికి ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందని ఖానాపురం ఎస్ఐ రఘుపతి అన్నారు. శనివారం రాఖీ పర్వదినం సందర్భంగా తమ పోలీస్టేషన్ సిబ్బందితో కలిసి రాఖీ పండుగ వేడుకలు నిర్వహించారు. తోటి మహిళా కానిస్టేబుల్ సిబ్బంది ఎస్ఐతో పాటు ఇతర పోలిస్ సిబ్బందికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు పలు కార్యాలయాల్లో, పాఠశాలల్లో, అన్ని గ్రామాల్లో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

మంథని వార్త

## ఘనంగా జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:





జూలపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శనివారం జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఆదేశాల మేరకు, ధూళికట్ట సింగిల్ విండో ఛైర్మెన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గందు సంజీవ్ ప్రోత్సాహంతో జూలపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గాగిరెడ్డి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జూలపల్లి మండల ఉపాధ్యక్షులు మారం రాకేష్ యాదవ్,మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా,జూలపల్లి యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అమరగాని సాయి గౌడ్,బత్తిని హరీష్,తోటపల్లి సంతోష్,ముమ్మడి రవి,మొదుంపల్లి అజయ్,కొండ మల్లేశం,వంశీ,గుంటి అయిలయ్య,ఆవునూరి గట్టయ్య,ఓల్లాజి శ్రీనివాస్,వెయికండ్ల శ్రీనివాస్,మోదుంపెల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో ఘనంగా రక్షాబంధన్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం ఛాంబర్‌లో జిఎం కార్యాలయంలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు జిఎం బి.వెంకటయ్యకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ఇది సోదర సోదరీల మమత, పరస్పర విశ్వాసం, రక్షణ బంధానికి ప్రతీకని, ఇలాంటి పండుగలు కుటుంబ ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అఫిషియేటింగ్ ఎస్ఓటు జిఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ తదితరులు ఉన్నారు

## మంత్రికి రాఖీ కట్టిన ఏఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి

ఎండపల్లి, ప్రభాతవార్త:



రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం ఉమ్మడి వెల్గటూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ధర్మపురి క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఏఎంసి చైర్మన్ కు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందజేశారు.తన చెల్లి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాటి జితేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజయ్య పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:



యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం స్థానిక యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ధర్మపురి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యశోద అజయ్ కుమార్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అప్పం తిరుపతి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దేవస్థానం సంగనభట్ల దినేష్, దేవస్థానం జక్కు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, సింహరాజు ప్రసాద్, గుడ్ల రవి ,గాజు సాగర్, ఒజ్జల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మాజీ కౌన్సిలర్ ప్రేమలత సత్యం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రక్షా బంధన్ పండుగ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కీ రాఖీ కట్టి శుభా కాంక్షలు తెలిపిన జగిత్యాల 6వ వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొలగాని ప్రేమలత సత్యం

## వైభవంగా సామూహిక యజ్ఞోపవిత ధారణ

ధర్మపురి,ప్రభాతవార్త:



శ్రావణమాసం జంధ్యాల పౌర్ణమి పర్వదినం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో సామూహిక యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాల్ని వైభవంగా నిర్వహించుకున్నారు. స్థానిక బ్రాహ్మణ సంఘం భవనంలో వేద బ్రాహ్మణులు ఉదయం వేళలో గణపతి పూజ, హోమం, హారతి మంత్ర పుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సామూహిక యజ్ఞోపవిత ధారణ కార్యక్రమంలో భాగంగా నూతన జం ధ్యాలను ధరించారు. అలాగే స్థానిక మార్కండేయ స్వామి దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక యజ్ఞో పవిత ధారణ కార్యక్రమంలో భాగంగా పద్మశాలి కులస్తులు ఉదయం వేళలో నూతన జంధ్యాలను ధరించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎండపల్లి ప్రభాతవార్త:

విద్యుత్తు మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని గుల్లకోట చర్లపల్లి కొండాపూర్అత్మకూర్ గ్రామాల విద్యుత్ వినియోగ దారులకు కలిగే విద్యుత్ అంతరాయానికి సహకరించాలనీ ఉదయం 9:30గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసి సబ్ స్టేషన్ మరమ్మతులు చేపడుతున్నామని, మరమ్మతుల దృష్ట్యా కలిగే విద్యుత్ అంతరాయానికి వినియోగదారు సహకరించాలని ఏఈ సమ్మయ్య ఒక ప్రకటనలో కోరారు

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ వెన్నుముక లాంటిదని అన్నారు. పార్టీ ఇచ్చిన ఏ పిలుపునకైనా యూత్ కాంగ్రెస్ తప్పకుండా పాటిస్తుందని పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్‌లో పని చేసిన వారు చాలా మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులయ్యారని గుర్తు చేశారు. యువత రాజకీయాల్లోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భూషణవేణ సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్, మండల అధ్యక్షుడు జడల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రావణ్, ఓదెల, జూలపల్లి మండలాల అధ్యక్షులు రాహుల్, దేవేందర్, నాయకులు రాకేష్, అయూబ్, నాంసాని శ్రీనివాస్, తూముల మహేష్, పవన్ కుమార్, శ్రీనివాస్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## పలు రూరల్ గ్రామాలలో విద్యుత్ అంతరాయం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాల్లో 2025 ఆగష్టు 10 ఆదివారం రోజున 33/11 కేవీ పొరండ్ల 33/11 కెవి లాన సబ్ స్టేషన్ లలో మెయింటనెన్స్ ఉన్నందువలన పొరండ్ల సబ్ స్టేషన్ పరిధిలోని పొరండ్ల బాలపల్లి కన్నాపూర్ కండ్లపల్లి పెర్కపల్లి హన్మాజీ పేట పొలాస సబ్ స్టేషన్ పరిధిలోని పొలాస గుల్లపేట అనంతరం రోద్దాం అగ్రికల్చర్ కాలేజ్ ఎక్స్ ప్రెస్ ఫీడర్ హైదరపల్లి గ్రామాలలో మధ్యాహ్నం 03:30 గంటల నుండి 05.00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని బి.సుందర్ ఏ ఏ ఈ పొలాస తెలిపారు

# ధర్మపురి వార్త

## గొల్లపల్లిలో నూలు పౌర్ణమి వేడుకలు

గొల్లపల్లి-ప్రభాతవార్త:



గొల్లపల్లి పద్మశాలి సంఘ భవనంలో నూలు పౌర్ణమి (జంధ్యాల పౌర్ణమి) వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసంలో వచ్చే రాఖీ పౌర్ణమినీ పద్మశాలి లు నూలు పౌర్ణమి వేడుకలుగా నిర్వహిస్తారు .ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సంఘ భవనంలో మార్కండేయుని చిత్రపటానికి పులమాలవేసి అర్చకుల చే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాయత్రి మంత్రోపదేశ చేస్తూ సామూహిక యజ్ఞోపవీతం (జంధ్యం) ధరింపజేశారు. సంఘ సభ్యులకు రక్షాబంధనం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి మాట్లాడుతూ నూలు పౌర్ణమి రోజున యజ్ఞోపవీతం మార్చుకోవడం ద్వారా, తమను తాము శుద్ధి చేసుకుంటారని నమ్ముతారన్నారు.నూలు పౌర్ణమి గురు శిష్య సంబంధాన్ని సూచిస్తుందని గురువు శిష్యుడికి ఉపదేశం ఇచ్చి, అతని ఆధ్యాత్మిక ప్రగతికి బాటలు వేస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి,ప్రధాన కార్యదర్శి అందె లక్ష్మణ్, కోశాధికారి అంకం లింబాద్రి, ఉపాధ్యక్షులు ఎనగందుల శంకర్, మండల ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య, ఎనగందుల సుదర్శన్, అంకం లక్ష్మీనారాయణ, జక్కుల శ్రీనివాస్, గుండేటి సత్యనారాయణ,ఎల్లె పవన్,కోమాకుల భూమయ్య, అనుమాండ్ల శ్రీధర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తండ్రి సమాధికి రాఖీ కట్టిన కూతురు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



సోదర, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని పెంచుతూ రక్షణ బంధాన్ని సూచించేది రాఖీ పండుగ. సోదరులతో పాటు తండ్రికి కూడా రాఖీ కట్టి తమ ప్రేమాభిమాన్ని చాటుకుంటారు కూతుర్లు.తన తండ్రి పై ఉన్న ప్రేమానుబంధాన్ని గుర్తు చేసుకుంటూ తండ్రి సమాధికి రాఖీ కట్టి తండ్రి కూతుర్ల బంధం గుర్తు చేసుకుంది . గొల్లపల్లి మండలం భీమరాజు పల్లి చెందిన బొమ్మెన మాధవి తండ్రి రెండు సంవత్సరాల క్రితం హఠాన్మరణం చెందారు. ప్రతి సంవత్సరం తన తండ్రికి రాఖీ కట్టి తన ప్రేమను చాటుకునేది తండ్రి లేడన్న బాధతో ఆ కూతురు తన బాధను దిగమింగుకుని పెద్దపెల్లి జిల్లా రాంపల్లి లోని తన తండ్రి సమాధి వద్ద కు వెళ్ళి రాఖీ కట్టింది. తండ్రికి ఇష్టమైన పదార్థాలు చేసి పెట్టి తండ్రి కూతుర్ల ప్రేమానుబంధాన్ని గుర్తు చేసుకుంది. ఆమెతో పాటు ఆమె కూతురు కూడా సమాధికి రాఖీ కట్టి రక్షాబంధన్ కు ఉన్న గొప్పతనాన్ని చాటి చెప్పింది

## మహాపాదయాత్రను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త

ఈ నెల 11న హన్మకొండలో చేపట్టబోయే తెలంగాణ ఆత్మగౌరవ మహాపాదయాత్రను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కొడగాని రాజేవరు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ పాదయాత్ర చేపట్టబోతున్నా మన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎంతో మంది బలిదానాలు, ఆత్మత్యాగాలు చేశారన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలపై యుద్ధ ప్రాతిపదికన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు

-డిప్యూటీ సిఎం మల్లుభట్టి విక్రమార్క

-వారం రోజులలో ప్రభుత్వ కార్యాలయాల వివరాలను పంపాలి

-సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:






గ్రీన్ ఎనర్జీ ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వ కార్యాలయాల పై యుద్ధ ప్రాతిపదికన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు శనివారం సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశానికి జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వినియోగం, ఉత్పత్తి పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర క్యాబినెట్ విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల పై పూర్తి స్థాయిలో సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి రాష్ట్ర సెక్రెటరీ వరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయం పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లా కలెక్టర్ తమ జిల్లా పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల వివరాలు, వాటి పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలను వారం రోజులలో పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, విద్యా సంస్థల వివరాలు, అందుబాటులో ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను వారం రోజులలో పంపాలని అన్నారు. ఆర్వోఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గిరిజనులకు పంపిణీ చేసిన 6 లక్షల 17 వేల ఎకరాల్లో సోలార్ పంప్ సెట్ లో ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ భూములలో సోలార్ పంపు సెట్ల ఏర్పాటు ప్రక్రియ మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. సోలార్ విద్యుత్ ప్యానల్స్ ఏర్పాటుపై కలెక్టర్లు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఈ ఎన్‌పిడిసిఎల్ గంగాధర్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:






తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో శనివారం హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో, పట్టణాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జమ్మికుంటలో యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మన దేశంలోనే యువత నాయకత్వం వహిస్తున్న అత్యంత బలమైన ఆర్గనైజేషన్‌గా యువజన కాంగ్రెస్ ముందు వరుసలో ఉందని, యూత్ కాంగ్రెస్ ఒక కులానికో.. ఒక మతానికో.. ఒక ప్రాంతానికో పరిమితం కాకుండా సబ్బండ వర్గాల యువత దేశం నలుమూలాల నుండి కోట్లాదిగా ఇండియన్ యూత్ కాంగ్రెస్‌లో భాగస్వాములు కావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి యువజన కాంగ్రెస్ ముఖ్య భూమిక పోషించిందని వారు కొనియాడారు. యువజన కాంగ్రెస్ పార్టీకి గుండె లాంటిదని, యువతలో రాజకీయ చైతన్యాన్ని తీసుకురావడం కోసం రాహుల్ గాంధీ ఎనలేని కృషి చేస్తున్నారని, రాబోయే రోజుల్లో దేశ ప్రజలందరి ఆశీర్వాదాలతో దేశంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సంద్యా నవీన్, సజ్జు, పర్లపల్లి నాగరాజు, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, నియోజవర్గ కార్యదర్శి రోమాల రాజ్‌కుమార్, నాయకులు పింగిలి రాకేష్, వినయ్, శ్యాం, శ్రీకాంత్, వెంకటేష్‌లతో పాటు పలువురు యువజన కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ రాహుల్‌గాంధీ రాజకీయాలలో యువతకు ప్రాముఖ్యం ఇవ్వాలని ఉద్దేశంతో యువజన కాంగ్రెస్ విభాగాన్ని స్థాపించడం జరిగిందని, అప్పటి నుండి దేశంలో ఎందరో మంది యువకులు నాయకులుగా ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారు. మన తెలంగాణ రాష్ట్రం నుండి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, అనిల్‌కుమార్ యాదవ్, శివసేన రెడ్డి వంటి వారు రాజకీయంగా ఉన్నత పదవులకు చేరుకున్నారని ఆయన అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ విభాగానికి 20శాతం సీట్లను కేటాయించడం హర్షనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఉచిత బస్సు, గృహాజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, లబ్దిదారులతో వారు స్వయంగా తయారు చేసిన రాఖీలను ఒక కృతజ్ఞత లేఖతో రాహుల్‌గాందీకి పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మారపల్లి ప్రశాంత్, జిల్లా కార్యదర్శి గంగారం మహేష్, వలసాని సుమన్, బొమ్మ శ్రీనివాస్, జిల్లెల సందీప్‌రెడ్డి, వీరారెడ్డి, అజ్గర్ పాషా, కొండాల్‌రెడ్డి, బోగం సాయి, గుట్ట శేఖర్, వంశీ, విష్ణు, రాజులతో పాటు పలువురు యువజన కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా హుజురాబాద్, వీణవంక, కమలాపూర్ మండలాలలో ఆయా మండలాల నియోజకవర్గ నాయకులు యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు.

# మార్కెట్లో రాఖీల సందడి

మానకొండూరు ప్రభాతవార్త:

మండలంలో రాఖీ పండుగ నేపథ్యంలో రక్షణ బంధం దుకాణాలు రకరకాల రాఖిల విక్రయాలతో మార్కెట్లో సందడి జోరు అందుకున్నాయి. శనివారం రాఖీ పండుగ సందర్భంగా గత మూడు రోజుల నుండి పలు గ్రామాలలో, మండల కేంద్రంలో స్టాల్స్ పెట్టి రాఖీలను మార్కెట్లో పది రూపాయల నుండి వంద రూపాయల వరకు రాఖీలను విక్రయించారు. అంతేకాకుండా పండుగ సందర్భంగా స్వీట్స్ కు విక్రయాలు పెరిగాయి. శ్రావణమాసం రెండో శనివారం కలిసి రావడంతో దీనికి తోడు స్కూలు కళాశాలలకు సెలవు రావడం రాఖీ పండుగకు కలిసొచ్చింది. దీంతో మండల ప్రజలు రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోదరీ తన సోదరిమణులకు రాఖీ కట్టి తన ప్రేమను చాటుకున్నారు. అక్క తమ్ముళ్ల అనుబంధానికి జరుపుకునే గొప్ప పండుగ రాఖీ అన్నారు



# వైభవంగా రక్షాబంధన్ వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో రక్షాబంధన్ వేడుకల్ని శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం వేళలో మహిళలు తమ ఇండ్లలో పూజలు నిర్వహించిన అనంతరం తమ సోదరుల ఇండ్లకు వెళ్లి వారికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మహిళా శ్రేణులు మంత్రికి రాఖీలు కట్టి పండగ వేడుకల్ని జరుపుకున్నారు. అంతకుముందు మంత్రి లక్ష్మణ్ కుమార్ స్థానిక లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన సోదరీ లీల

వేములవాడ, ప్రభాతవార్త.



రాఖీ పౌర్ణమి పండగ సందర్భంగా వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఆయన సోదరీ లీల రాఖీ కట్టారు. అనంతరం సోదరీ నుంచి ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్నారు. రక్షాబంధన్ ఎంతో ఇష్టమైన రోజు అని, మా అన్నయ్య ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని, భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ ఎమ్మెల్యే రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నా చెల్లెళ్లు అక్కా తమ్ముళ్ల మధ్య బంధం బలంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

-ఎమ్మెల్యే నివాసంలో రక్షాబంధన్ వేడుకలు

-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:





సోదర, సోదరీమణుల ఆత్మీయ అనుబందానికి ప్రతీక రాఖీ పండగ అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ కు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే నివాసంలో తన సోదరి డాక్టర్ సమత రాఖీ కట్టినట్లు శనివారం ఫోన్ ద్వారా తెలిపారు. ఈసందర్భంగా తన సోదరితో పాటు, కోరుట్ల నియోజకవర్గ సోదర సోదరిమనులకు ఎమ్మెల్యే సంజయ్ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో అందరూ ఎలాంటి విభేదాలు పెట్టుకోకుండా సోదర భావంతో ఒకరికొకరు రక్ష అన్న విధంగా మెలగాలి అని విన్నవించారు.